విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 23 మార్చి 2024 8పేజీలు

చిత్తూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా దగ్గు మళ్ళ ప్రసాదరావును పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రకటించారు. బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం చింతగుంపల్లెకి చెందిన దగ్గు మళ్ల ప్రసాదరావు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీజీ పూర్తి చేసి ఐ ఆర్ ఎస్ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. 2019లో స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం రాదే కన్స్ట్రక్షన్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో రాజకీయాల్లోకి రాణించాలన్న తన ఆకాంక్షను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు తెలపడంతో చిత్తూరు ఎస్సీ రిజర్వ్ అయిన పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా దగ్గు మళ్ళ ప్రసాదరావును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించాలంటే అందుకు రాజకీయం తోడు కావాలని భావించా నని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు నన్ను కలిచి వేశాయని. కొద్దిరోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో

2

వాహనాల, ర్యాలీలకు

అనుమతులు తప్పనిసరి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన పూర్తి స్థాయిలో ఉండాలి

- కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ

విశాలాంధ్ర -తిరుపతి : వివిధ ఫారాలు క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పెండింగ్ ఉన్నవాటిని ఈ నెల మార్చి 26 నాటికి పూర్తి కావాలని, సువిధ, ఎన్ కోర్ యాప్ ల వినియోగం, సీజర్ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా రాష్ట్ర సచివాలయం సిఈఓ కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో రానున్న సాధారణ ఎన్నికలు 2024 సన్నద్ధతకు సంబంధించిన పలు అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో శుక్రవారం మధ్యాహ్నం సమీక్ష నిర్వహించి సూచించగా, తిరుపతి కలెక్టరేట్ నుండి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ వివిధ రకాల పెండింగ్ ఫారాల క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్లను ఈ నెల మార్చి 26 నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రచారం కొరకు వాడే వాహనాలు, ర్యాలీలు పర్మిషన్ కొరకు అనుమతుల కొరకు సంబంధిత రాజకీయ పార్టీలు, రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి అందిన వాటిని ఎన్కోర్ పర్మిషన్లు సకాలంలో చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూం లు ఏర్పాటు ఉండాలని సూచిం చారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో శాంతి భద్రతలు పర్యవేక్షణ, సీజర్ ఆఫ్ క్యాష్, లిక్కర్, డ్రగ్స్ తదితరాలపై చెక్ పోస్టులు, స్టాటిక్

2

రాజీవ్‌నగర్‌లో 'భూ'చోళ్లు

- అధికార పార్టీ నాయకుల భూదోపిడీ
- వందలాది ప్లాట్ల ఆక్రమణ.. విక్రయాలు
- అధికార పార్టీ నాయకుడి అనుచరుల వద్దే బినామీ పట్టాలు
- నిత్యం పంచాయతీలు.. సెటిల్‌మెంట్లు
- భూ ఆక్రమణలపై తరుచూ ఫిర్యాదులు
- వత్తాసు పలుకుతున్న అధికారులు - నెల రోజులుగా విచ్చలవిడి

విశాలాంధ్ర -తిరుపతి : నోరుతెరిస్తే తానో సత్యహరిచ్చంద్రుడి రేంజ్‌లో ప్రసంగాలు ఇస్తుంటాడు.. తాను మచ్చలేని మారాజునని నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమంటూ ఏ యబ్బో మాటలు కోటలు దాటిస్తుంటాడు.. సభలు, సమావేశాల్లో ఆయన పలికే చిలుక పలుకులు ఆశ్చర్యం తెప్పిస్తుంటాయి... తెరముందు ఆయన ప్రజలకు చూపించే చాతుర్యం.. తెరవెనక చేసే చీకటి దందాలు ఒక్కదానికి కూడా ఒకటి కూడా సంబంధం లేకుండా ఉంటాయి. పైకి అమాయకుడిలా నటించే ఆయన అసలు నైజం చూస్తే ముక్కుమీద వేలువేసుకోవాల్సిందే.. సభల్లో తనకు మించిన వాడు లేడంటూ ఆయనకు ఆయనే సర్టిఫికెట్లు ఇచ్చేసుకుంటుంటారు.. ఎదుటి వారిని కించపర్చేలా మాట్లాడుతూ తాను వచ్చాకే ఎన్నో చేశానంటూ ఊదరగొడుతాడు..కానీ వెనుకనుంచి ఆయన, ఆయన అనుచరులు సాగించే భూ కబ్జాలు, దందాలు, రౌడీయిజం,సెటిల్‌మెంట్లు, రాత్రికి రాత్రే స్థలాల్లో పాగా వేసేయడం, మాట వినని వారిపై దౌర్జన్యం చేయడం.. అక్రమ కేసులు పెట్టించి జైలు పాలు చేయించడం, పోలీసుల పంపించి బెదిరింపులకు దిగడం.. ఇవేమీ పనిచేయకపోతే స్వయంగా ఆయన వద్దకే బాధితులను తీసుకెల్లి పంచాయితీలు చేయించడం. ఇదీ శ్రీకాళహస్తిలో నిత్యం జరిగే తంతు.. ఈ వివాదాల్లో అత్యంత కీలకమైనది రాజీవ్‌నగర్ కాలనీ ఇక్కడ అధికార పార్టీ చేసే దందాలు, భూ ఆక్రమణలు చూస్తే ఇలాంటి నాయకులు కూడా ఉంటారా అనే సందేహం రాకమానదు. ఇక్కడ ఏ మూహర్థన ఇళ్ల స్థలాలు కేటాయించారో ఏమో కానీ నిత్యం కబ్జాలే.. స్థలం కనిపిస్తే చాలు అది ఎవరి స్థలం అనేది ఉండదు... రాత్రికి రాత్రే నిర్మాణాలు.. చేసేయడం.. బాధితులతో బంతాటడుకోవడం...ఇక్కడ పరిపాటిగా మారిపోయింది. పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు హయాంలో ఇందిరమ్మ పథకం కింద 7,500 ఇంటి స్థలాలు మంజూరు చేశారు. దీనికి రాజీవ్‌నగర్ అనే పేరును పెట్టారు. అయితే రాజీవ్‌నగర్ అక్రమాల నగర్‌గా మారింది. 7,500 పట్టాల్లో సగం మందికిపైగా బినామీలే కావడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం విచారణ చేపట్టి ఇక్కడ దాదాపు 3,000కు పైగా ఇళ్లను రద్దు చేసింది. మిగిలిన వాటిలో చాలా మంది కూడా అసలైన లబ్ధిదారులు కావడం గమనార్హం. టీడీపీ ప్రభుత్వం తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇక్కడ వందలాది మంది పట్టాలను రద్దు చేసింది. అక్రమణదారులపై కఠినంగా వ్యవహరించింది. అయితే 2019లో వైకాపా అధికారంలోకి రావడంతో రాజీవ్ నగర్ బినామీ నగర్‌గా మారిపోయిందనే విమర్శలున్నాయి. ఆ పార్టీలో కీలక నేతలంతా ఇక్కడ స్థలాలను ఆక్రమించి రియల్ వ్యాపారాలకు దిగారు. అర్హులైన వారి పట్టాలను సైతం స్వాధీనం చేసుకుని దర్జాగా ఆక్రమణలకు పాల్పడటం తిరిగి సెటిల్‌మెంట్లు

2

రైతు మరణానికి కారకులైన

ఎస్సైని సస్పెండ్ చేయాలి

వివరాలు 8లో

మఠం అధికారులపై దాడి చేసిన వారిపై

హత్యాయత్నం కేసుపెట్టాలి

వివరాలు 8లో

ఎస్సీవీ గారూ...!

మాటమీద నిలకడ ఏదీ..?

- పెద్దాయన తీరుపై శ్రీకాళహస్తిలో చర్చ

విశాలాంధ్ర-తిరుపతి : శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు మాటమీద నిలకడ కోల్పోతున్నారా..? తన మీద ప్రజలకు ఉన్న గౌరవం తానే పోగొట్టుకుంటున్నారా..? వయసు పైబడిన వేళ అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారా..? నాలుగు ఓట్లు కూడా వేయించలేని అనుచరుల మాటలు విని తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటున్నారా..? శ్రీకాళహస్తిలో సామాన్యులను ఎవరిని కదిలించినా 'ఔను' అనే సమాధానం వస్తోంది. శ్రీకాళ హస్తిలో 'పెద్దాయన'గా పిలవబడే ఎస్సీవీనాయుడు పెద్ద మనసుతో ఆలోచించకుండా అనాలోచిత నిర్ణయాలు తీసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎస్సీవీనాయుడు తీసుకుంటున్న రాజకీయ నిర్ణయాలు ఆయన భావితరాలపైన ప్రభావం చూపనుంది. అనుచర గణమూ చెల్లాచెదురు అవుతోంది. ఇది ఎవరు కాదనలేని సత్యం. శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడుకు ప్రత్యేక గుర్తింపు ఉంది. తిరుపతి జిల్లాలో సీనియర్ రాజకీయ నేత ఈయనే. ఒకపుడు ఈయనకు శ్రీకాళ హస్తితో పాటు సత్యవేడు, వెంకటగిరి. తిరుపతి నియోజకవర్గాల్లో బలమైన అనుచరగణం ఉండేది. తెలుగుదేశం పార్టీతో ఈయన రాజకీయ జీవితం ప్రారంభమైంది. 2004లో అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరి అదే ఏడాదిలో జరిగిన సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల గోపాలకృష్ణారెడ్డిని ఓడించారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డికి తొలి, చివరి ఓటమి ఇదే. ఆ తరువాత 2009లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎస్సీవీనాయుడు టీడీపీ అభ్యర్థి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చేతిలో ఓటమి చెందారు. ఆ తరువాత ఎస్సీవీనాయుడుకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాలేదు. రాష్ట్ర విభజన కారణంగా ఏపీలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా దెబ్బతింది. ఈ నేపథ్యంలో రాష్ట్రం లో జరిగిన రాజకీయ పరిణామాలతో ఎస్సీవీనాయుడు

2లో

తెప్పపై శ్రీదేవి భూదేవి సమేత

శ్రీ మలయప్పస్వామివారి విహారం

వివరాలు 2లో

టిడిపి అభ్యర్థిగా దగ్గుమళ్ల ప్రసాదరావు

(మొదటి పేజీ తరువాయి) పరిశీలించి బడుగు బలహీన వర్గాల జీవనస్థితిగతులను స్వయంగా అధ్యయనం చేయడం జరిగింది అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ ను చరిత్ర పుట్టల్లో నింపి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే శక్తి సామర్థ్యాలు ఒక చంద్రబాబు నాయుడు కె ఉన్నాయని భావించానన్నారు. రాజకీయాలకు వచ్చి ప్రజా సేవ చేయాలన్న నా కోరికను చంద్రబాబు నాయుడు మన్నించి చిత్తూరు ఎస్సీ రిజర్వ్ పార్లమెంట్ స్థానానికి తను అభ్యర్థిగా ప్రకటించారన్నారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం పై తనకు సంపూర్ణ అవగాహన ఉందని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేస్తానని తెలిపారు.

'భూ'చోళ్లు'

(మొదటి పేజీ తరువాయి) చేసుకోవడంతో కోట్లాది రూపాయిలకు పడగలెత్తారు. వీరికి రాజకీయ పలుకుబడితో పాటు అధినాయకుడు కీలక పదవులు అప్పచెప్పడంతో వీరి అక్రమాలకు అడ్డే లేకుండా పోతోంది. పేదోడిపేరుతో పెద్దలు దర్జాగా నిర్మాణాలు చేపట్టి కాంప్లెక్సులు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పైగా కీలక నాయకుడే ఇక్కడ స్థలాలను బయట వ్యక్తులకు దర్జాగా విక్రయించేస్తున్నారు. దీనికి ఓ రేటు కూడా పెట్టి గుట్టుచప్పుడు కాకుండా పని కానించేస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. వందల సంఖ్యలో బినామీ పట్టాలు రాజీవ్‌నగర్‌లోని పట్టాల్లో సగం మంది అనర్హులే ఉన్నారనే విమర్శలు కూడా లేకపోలేదు. ప్రభుత్వం విచారిస్తే అసలు బాగోతం మొత్తం బయటపడే పరిస్థితి ఉంటుంది. సగం మంది నాయకులు జైలుకుపోవడం ఖాయమని టీడీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అంతేకాకుండా ఎమ్మెల్యే అనుచరుల పేర్లను సైతం ఆ పార్టీ నాయకులు బహిర్గతం చేశారు. పట్టణంలో ఎవర్ని అడిగినా సదరు నాయకుల పేర్లే చెప్పడం ముఖ్యవిషయం. వీరంతా ప్రజాప్రతినిధికి అత్యంత కీలకమైన వ్యక్తులు పైగా పవిత్రమైన ఆలయానికి బోర్డు సభ్యులు మరికొందరు మాజీ ప్రజాప్రతినిధులు.. ఇలాంటి భూ బకాసురుల బాగోతాలను వెలికిస్తే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని శ్రీకాళహస్తి వాసులు చెబుతున్న మాటలు... ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఇక్కడ భారీగా ఆక్రమణలు చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో రాత్రికి రాత్రే జేసీబీలు పెట్టి పనులు చేసి స్థలాలను ఆక్రమించి విక్రయాలు చేస్తున్నారు. దీనిపై స్థానికులు రెవెన్యూ అధికారులకు తెలిపినా కనీసం పట్టించుకున్న పాపానా పోలేదనే విమర్శలున్నాయి. ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తే ఇబ్బందులు ఉండవు. కానీ కోడ్ వచ్చినా అధికారులు ధైర్యం చేయలేకపోతున్నారు. అధికార పార్టీలో ఒక్కో అనుచరుడి వద్ద వందల సంఖ్యలో పట్టాలున్నాయని వందల కోట్ల రూపాయిల భూ కుంభకోణం జరిగిందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. దీనికి సంబంధించి తమ వద్ద ఆధారాలు సైతం ఉన్నాయని దమ్ముంటే ఎమ్మెల్యే, ఆయన అనుచరులు మీద విచారణ చేపట్టాలని ఆ ధైర్యం వారికి ఉందా అని ఆయన ప్రశ్నిస్తున్నారు. తలలు పట్టుకుంటున్న అధికారులు రాజీవ్‌నగర్‌లో ఇలా ఆక్రమణలకు పాల్పడి ఇళ్లను నిర్మించుకున్న వాళ్ల బినామీల పేరుతో పట్టాలు పొందిన వారు వేల సంఖ్యలో ఉన్నారు.. వీరిలో అధికార పార్టీ నాయకులే కావడం ప్రధాన ఆరోపణ. ఆక్రమణలపై ఇటూ రెవెన్యూ అటు గృహ నిర్మాణశాఖ అధికారులు వంతులు వేసుకోవడంతో ఆక్రమణలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఎవరిపై ఏదైనా చర్యలు తీసుకుంటే నాయకుల దెబ్బకు తమ ఉద్యోగాలకు ఎక్కడ ఎసురు వస్తుందోనని భయపడిపోతున్నారు. కానీ జిల్లా కలెక్టర్ స్వయంగా దీనిపై పర్యవేక్షణ చేసి విచారణ జరిపించాలని లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో ఎమ్మెల్యేపై ఆయన అనుచరుల బాగోతాలపై విచారణ జరిపించాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) సర్వైవలెన్స్ టీంలు, సంబంధిత ఫ్లైయింగ్ స్క్వాడ్ లు మరింత చైతన్యవంతంగా పని చేయాలని సూచించారు.విసి అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ సిఈఓ గారు సూచించిన అంశాలపై దృష్టి పెట్టి తదనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో కనీస మౌలిక సదుపాయాల కల్పన ఉండేలా చూడాలని ఆదేశించారు. యంగ్ ఓటర్ల నమోదు ఫారం6 చేయాల్సి ఉంటుందని తెలిపారు. సి - విజిల్, కంట్రోల్ రూం మరియు సిబ్బంది అప్రమత్తంగా పని చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు డిఆర్ఓ పెంచల కిషోర్, వివిధ నోడల్ అధికారులు, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ చంద్ర శేఖర్, ఎన్నికల డి.టి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మలయప్పస్వామివారి విహారం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల్లో మూడో రోజు శుక్రవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు తెప్పపై విహరించారు. ముందుగా సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తుల ఊరేగింపు మొదలైంది. ఆలయ నాలుగు మాడ వీధుల గుండా పుష్కరిణి వద్దకు చేరుకుంది. స్వామి, అమ్మవార్లు ముమ్మార్లు విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఏ.వి.ధర్మారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నిలకడ ఏదీ..?

(మొదటి పేజీ తరువాయి) 2014 ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి విజయం సాధించారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి విజయానికి తనవంతు సహకారం అందించినా... తనకు తగిన గుర్తింపు ఇవ్వలేదంటూ ఎస్సీవీనాయుడు అసమ్మతివాదిగా మిగిలిపోయారు. టీడీపీ హయాం అంతా అలాగే ఉండిపోయారు. అక్కడ ఆయన ఆశించిన పదవి అధిష్టానం ఇవ్వలేదు. దీంతో 2019 సాధారణ ఎన్నికల సందర్భంగా ఎస్సీవీనాయుడు టీడీపీ వదలి జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. అయితే అప్పటికే ఆయన చుట్టూ అనుచరులు చాలా మంది దూరం అయ్యారు. వైసీపీ అధికారంలోకి రావడంతో తనకు శాసనమండలి పదవి వస్తుందని ఎస్సీవీ ఆశించారు. పదవి కథ అలా ఉంచితే శ్రీకాళహస్తి వైసీపీ నేతలు ఆయనకు తగిన గుర్తింపు కూడా ఇవ్వలేదు. అయినా ఎస్సీవీ వైసీపీలో కొనసాగారు. ముఖ్యమంత్రి జగన్ తనపై కరుణించక పోరా...? అని ఆశపడ్డారు. అయితే ఎస్సీవీనాయుడుకు రావాల్సిన శాసనమండలి పదవిని చివరి నిమిషంలో తిరుపతి రష్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం తన్నుకు పోయారు. ఈ షాక్ తో ఎస్సీవీనాయుడు గత ఏడాది మళ్లీ తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరే సమయంలో ఆయన ఎలాంటి నిబంధనలు పెట్టలేదు. తాను భేషరతుగా టీడీపీలో చేరుతున్నట్లు ఎస్సీవీనాయుడు స్వయంగా ప్రకటించారు. చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయడమే తన లయుడును ముఖ్యమంత్రి చేయడమే తన లక్ష్యమని... శ్రీకాళహస్తిలో ఎవరికి టికెట్ ఇచ్చినా వారి విజయానికి తనవంతు కృషి చేస్తానని నాడు ఆయన అందరి సమక్షంలో చెప్పారు. అప్పట్లో ఎస్సీవీనాయుడు మాట అందరూ నమ్మారు. అందుకు కారణం ఆయన మీద ఉన్న గౌరవం. పెద్దాయన మాటకు కట్టుబడతారనే నమ్మకం. అయితే సార్వత్రిక ఎన్నికలు సమీపించడం... రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడటం... సర్వే ఫలితాలు కూటమికి అనుకూలంగా వస్తుండటంతో ఎస్సీవీనాయుడు మనసు మార్చుకున్నారు. నాడు భేషరతుగా టీడీపీలో చేరుతున్నానని చెప్పిన ఎస్సీవీ... తనకు శ్రీకాళహస్తి టికెట్ కావాలని భీష్మించుకున్నారు. తనకు టికెట్ ఇవ్వాలని చంద్రబాబుకు కూడా విజ్ఞప్తి చేశారు. ఇదే అదనుగా శ్రీకాళహస్తి టీడీపీలోని ఓ అసమ్మతి వర్గం కూడా ఈయన్ను రెచ్చగొట్టడం మొదలు పెట్టింది. అయితే చంద్రబాబునాయుడు పలు పర్యాయాలు సర్వేలు నిర్వహించి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని ప్రకటించారు. ఇలా ప్రకటించడాన్ని ఎస్సీవీనాయుడు జీర్ణించుకోలేక పోయారు. తనను కనీసం సంప్రదించకుండానే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఎలా ప్రకటిస్తారని ఎస్సీవీనాయుడు అధిష్టానంపై కినుక వహించారు. ఇందులో భాగంగానే 'భవిష్యత్తు కార్యాచరణ' పేరుతో అసమ్మతి నేతల పేరుతో ఈ నెల 16వ తేదీన సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ విషయం తెలుసుకున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నేరుగా ఎస్సీవీనాయుడు ఇంటికి వెళ్లారు. తనను బిడ్డగా భావించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు పెద్దాయన అంగీకరించారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయానికి కృషి చేస్తానని మీడియా సాక్షిగా ప్రకటించారు. ఎస్సీవీ నిర్ణయంపై మెజార్టీ వర్గం హర్షించింది. ఎస్సీవీని ముందు పెట్టుకుని ఎన్నికలు చేసుకోవాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కూడా నిర్ణయించుకున్నారు. ఎస్సీవీ, సుధీర్ కలసి పోవడం టీడీపీ అసమ్మతి నేతలకు ఇష్టపడలేదు. ఆయన్ను మళ్లీ రెచ్చగొట్టారు. వారి మాటలకు ప్రాధాన్యత ఇచ్చి ఈ నెల 20వ తేదీన ఎస్సీవీ నాయుడు మళ్లీ మీడియా సమావేశం నిర్వహించి... బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదని ప్రకటించారు. శ్రీకాళహస్తిలో ఈ సంఘటనపై చర్చ జరుగుతుండగానే గురువారం మళ్లీ టీడీపీ, జనసేన, బీజేపీ అసమ్మతి నేతలు కలసి రహస్య సమావేశం నిర్వహించారు. వయసు రీత్యా తనకు ఒక అవకాశం ఇవ్వాలని ఈ సమావేశంలో ఎస్సీవీ కోరడంతో పాటు కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిపై విమర్శలు చేశారు. జనసేన, బీజేపీ అభ్యర్థులకు సహకరించడానికి కూడా తాను సిద్ధమని ఎస్సీవీ నాయుడు ప్రకటించారు. ఎంతో మంచి పేరు ఉన్న ఎస్సీవీనాయుడు ప్రస్తుతం మాట మీద స్థిరత్వం కోల్పోతుండటం ఆయన అనుచరులు, బంధువుల్లో ఆందోళన కలిగిస్తోంది. పెద్దాయనను నమ్ముకుని తమ రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీవీ నాయుడు స్థిరత్వంపై శ్రీకాళహస్తిలో పెద్ద చర్చ నడుస్తోంది. ఇప్పటికే పెద్దాయన అనుచరగణం చెల్లాచెదురైంది. స్థిరత్వం లేని నిర్ణయాలతో ప్రస్తుతం ఉన్న అనుచరగణం కూడా ఎస్సీవీకి దూరం అయ్యే అవకాశం ఉంది. పెద్దాయన ఇకనైనా దూరదృష్టితో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఎస్సీవీ ఏం చేస్తారో వేచి చూద్దాం.

జగన్‌తో సూపర్ పాలన సాధ్యం సైకిల్ మనకొద్దు

ఫ్యాన్ మన గుర్తు జగన్ రావాలి సీఎం కావాలి

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- రాష్ట్ర సుపరిపాలన జగన్మోహన్ రెడ్డి తో సాధ్యం సుపరిపాలన అందించే నాయకుడు ఎంచుకొనే సమయం ఆసన్నమైందని రాష్ట్ర మంత్రి పెద్ది రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథ్ రెడ్డి, ఆధ్వర్యంలో ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి అధ్యక్షతన ఎన్నికల ప్రచార బహిరంగ సభ నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర భారత చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని సామాజిక సాధికారత ధర్మాన్ని జగనన్న సాధించారన్నారు, 175 నియోజకవర్గాలలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనారిటీలు కులం మతం భేదం లేకుండా ప్రతి పేదవాడికి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక రాష్ట్రంలో సంక్షేమ పాలనలో నూతన శకం ప్రారంభమైందన్నారు, గత ప్రభుత్వాలు నాయకులు దయాదాక్షిణ్యాలతో పేదలకు సంక్షేమ పథకాలు అందేవన్నారు, ఈ ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి సజావుగా పథకాలు అందే విధంగా చర్యలు తీసుకున్నారు, పేదవాడి ఆరోగ్యం కొరకు జగనన్న సురక్ష ద్వారా ప్రతి పేదవాడింటికి కార్పొరేట్ వైద్యం అందించిన ఘనత ఆయనకే దక్కుతుంద"న్నారు, ఎన్నికలు మే 13న జరగనున్నాయి సుపరిపాలన అందించే నాయకుడిని ఎంచుకోవాలి తిరుపతి ఎంపీగా మద్దిల గురుమూర్తి గెలుపు కొరకు ఓటు వేయాలి, సత్యవేడు నియోజకవర్గం అభ్యర్థిగా నూకతోట రాజేష్ కు మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించుకుని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఎన్నుకోవాలన్నారు. అలా అయితేనే సంక్షేమ పథకాలు గడపగడపకు అందుతాయన్నారు. పేదల అభివృద్ధి కొరకు దీక్ష పట్టుదల తెగువ ఉన్న నాయకుడు జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి, ప్రజలకు చెప్పినవి, చెప్పని వాటిని కూడా ప్రజలకు అడగకనే అందించే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. 2014 ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడు నక్కజిత్తుల మోసపూరి తమైన 100 పేజీల హామీల పుస్తకాన్ని 600 'మ్యానిఫెస్టో 'కలిగిన కరపత్రాలను' కాలువలో కలిపేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు 'మోసా నికి అంబాసిడర్ 'గా నిలిచిపోయిన ఘనత ఆయనకే చెల్లును.చంద్రబాబు పాలనలో అసమానతలు, అవహేళనలు, దళితులపై దాడులు చూశాం. రాష్ట్రంలో పేద ప్రజల గుండె చప్పుడుగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అభ్యున్నతి కోసం లక్షల కోట్లు రూ ,నేరుగా పేదలకు ఇచ్చిన ముఖ్యమంత్రి జగనన్న. పేద వాడు గుండె మీద చేయి వేసుకొని తమ పిల్లలను ఇంగ్లీష్ మీడియం చదివించవచ్చు, బ్రహ్మాండమైన ఇల్లు కట్టుకోవచ్చు, ఆస్పత్రిలో చూపించుకోవచ్చు అనే ధైర్యం ఇచ్చిన ముఖ్యమంత్రి జగనన్నే అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు సూపర్ సిక్స్ మేనిఫెస్టోకి మోసపోవద్దు సైకిల్ మనకొద్దు ఫ్యాన్ మనకు ముద్దు అన్న నినాదంతో కార్యకర్తలతో నాయకులతో ప్రజలతో నూతన ఉత్తేజ అందించారు, మునుపెన్నడు లేని విధంగా ఈ సభ ఏర్పాట్లు జరిగాయి. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా తిరుపతి జిల్లా కో కన్వీనర్ వేలూరు రాకేష్, మాజీ ఎమ్మెల్యే స్వరాజ్, మాజీ ఎమ్మెల్సీ యండవల్లి శ్రీనివాసు లురెడ్డి సీనియర్ నాయకుడు అరణి సుధాకర్ రెడ్డి, , వైస్ యంపిపి బండి మునికృష్ణారెడ్డి, తిరుపతి జిల్లా పార్లమెంటరీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కేవీ రాజ, తులసి యాదవ్, వెంకట యాదవ్, నెల్లూరు సుందర్ రెడ్డి, హరిగోపాల్ రెడ్డి, గిరి రెడ్డి, దేవత సంజీవయ్య, వైఎస్ఆర్పివి యువత నంబి మోనిష్ రెడ్డి,చిట్టి బోయిన, కిరణ్ యాదవ్, విద్యార్థి విభాగమని రాజా, సోషల్ మీడియా ప్రసాద్ పాల్ తదితరులు పాల్గొన్నారు. సంగీత వాయిద్యాలు యువకులనృత్యాలు బాణాసంచా ఆర్భాటముగా సభాసమావేశం నిర్వహించారు.

ప్రజ్ఞ 2కె-24లో ఆర్‌కె కాలేజీ ఘనత

విశాలాంధ్ర -చిత్తూరు : వేము ఇంజనీరింగ్ కళాశాల నిర్వహించిన జాతీయ స్థాయి ప్రజ్ఞ 2కె 24 టెక్నికల్ సింపోసియంలో ఆర్‌కె డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల కరస్పాండెంట్ శ్రీ డికె బద్రినారాయణ తెలిపారు. వివిధ పోటీలు నిర్వహించగా అందులో బిజినెస్ క్విజ్ నందు ముక్త, సాయి దోలికాలు మొదటి బహుమతి, టెక్నికల్ క్విజ్ నందు తబసుంబేగం, హేమ, సింధు, హర్షితలు మొదటి బహు మతి, రెండవ బహుమతిగా వంశీ, ప్రవీణ్, కిషోర్, అభిషేకలు గెలుపొందారు. పోస్టర్ ప్రెజెంటేషన్‌లో నిత్య, జ్ఞాన ప్రసన్నలు మొదటి బహుమతి గెలుపొందారు. పై పోటీనందు ఆర్‌కె డిగ్రీ కళాశాల విద్యార్థులు, స్థానిక ఎంబీఏ, ఎంసీఏ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో పోటీ పడి గెలుపొందడం తమకు సంతోషంగా ఉందన్నారు. కళాశాల కరస్పాండెంట్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇందన రంగంలో వినూత్న పరిష్కారాల ఆవశ్యకత ఎంతైనా అవసరం



విశాలాంధ్ర- చంద్రగిరి: ఇందన రంగంలో వినూయత్న పరిష్కారాల ఆవశ్యకత ఎంతైనా అవసరమని శుక్రవారం మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో మేధావులు నొక్కి ఒక్కానించారు. ఇన్నోవేషన్స్ అండ్ సొల్యూషన్స్ ఫర్ ది ఫ్యూచర్" అనే థీమ్తో "ఎనర్జీ, కంట్రోల్, కంప్యూటింగ్ మరియు ఎలక్ట్రానిక్ సిస్టమ్స్" (ఐసిఇసిసిఇసి -2024) పై 5వ అంతర్జాతీయ సదస్సు శుక్రవారం మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. మోహన్ బాబు విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ సహకారంతో ఎబిసిటిఇ ఐడిఇఎ ల్యాబ్ ఈ సమావేశాన్ని నిర్వహించింది. బిట్స్ పిలాని (గోవా క్యాంపస్) నుండి డా. దీపాంకర్ పాల్, ఎన్ఐటి త్రిచీ నుండి డాక్టర్. వి. శంకర్నారాయణన్, గుర్గావ్లోని ఎయువిటిసి నుండి గోపాల్ హల్దర్, మోహన్ బాబు యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి మరియు మోహన్ బాబు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.నాగరాజ్ రాంరావు, తో సహ విశిష్ట వక్తలు పాల్గొని సదస్సు సావనీర్ను విడుదల చేశారు. కాన్ఫరెన్స్ మొదటి రోజు, "పవరింగ్ టుమారో: ఇన్నోవేషన్స్ ఇన్ ఎనర్జీ ఇన్ఫ్రాస్ట్రక్చర్" అనే పేరుతో ఒక కీలకమైన ప్యానెల్ డిస్కషన్ ప్రధాన వేదికగా నిలిచింది. ప్యానెలిస్టు సుస్థిరత యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు గ్లోబల్ వార్మింగ్ వంటి ముఖ్యమైన సమస్యలను పరిష్కరించారు, ఇంధన రంగంలో వినూత్న పరిష్కారాల యొక్క తక్షణ అవసరాన్ని ఎత్తిచూపారు. రిజిస్ట్రార్ డా. కె. సారధి, డీన్ రీసెర్చ్ ఇన్నోవేషన్ డా. అవరేణి శ్రీనివాసులు, డీన్ ఫండెడ్ రీసెర్చ్ డా. ఈశ్వర్ సుంకర, డీన్ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ డాక్టర్. బి. ఎం. సతీష్, డిపార్ట్మెంట్ హెడ్ డా. ఎం. ఎస్. సుజాతతో సహా యూనివర్సిటీ కీలక అధికారులు డీన్లు మరియు విభాగాధిపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ సురేష్ బాబు దారం సమన్వయం చేశారు.

ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర-తిరుపతి : ఇటీవల తిరుపతి జిల్లా ప్రధానకార్యదర్శి గా ఎంపిక అయిన ఆలత్తూరు జగన్నాథంని వారి పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది స్థానిక ప్రాథమిక పాఠశాల కాలనీ, తిరుపతి అర్బన్ నందుదుశ్శాలువ ,పూలమాలతో ఆత్మీయ సత్కారం జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్ఫూర్తిదాయక మైన సర్వీస్ ద్వారా జగన్నాథం సంఘంలో మరింత ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత .జగన్నాథం మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పట్ల రాజీలేని పోరాటం సాగిస్తామని తెలిపారు ,మరియు వారి సిబ్బందికి ధన్య వాదములు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయబృందంగిరి,భాగ్యలక్ష్మి,విజయ లక్ష్మి,రాజ్యలక్ష్మి ,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రచారంలో పాల్గొన్న వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ పై టిడిపి ఫిర్యాదు

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని వెలుగు ఆఫీసులో పనిచేసే కమ్యూనిటీ కోఆర్డినేటర్ సైనిగుంట్ల గంగాధర్ వైయస్సార్ పార్టీ చేపట్టిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటింటా వైసీపీని గెలిపించాలని ప్రచారం చేస్తున్నారని పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గ ఎన్నికల అధికారి మధుసూదన్ రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగిం దన్నారు. నీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ పై చర్య లు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు రాజకీయ పార్టీ ప్రచారాల్లో పాల్గొనితే చర్యలు ఉంటాయనిరాష్ట్రఎన్నికల అధికారులు హెచ్చరించినప్పటికీ మారలేకపోతున్నారని పేర్కొన్నారు.

యస్వీయూలో ప్రపంచ జల దినోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి : ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం మార్చి 22 వ తేదీన ప్రపంచ జల దినోత్సవాన్ని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని భూగర్భశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ , తిరుపతి విభాగంతో కలసి ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యస్వీయూ పూర్వ ఉపకులపతి ఆచార్య ఆర్. రామమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నీటి లభ్యత, నీటి వాడకం, నీటి కొరకత వంటి అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనల సారాంశం వివరించారు. రాబోయే రోజుల్లో నీటి సంక్షోభం ఎంత దారుణంగా వుండబోతుంది తెలిపి,ప్రతి పౌరుడు ఎదుర్కోబోవు నీటి సవాళ్ళను వివరించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తులసి రామకృష్ణారెడ్డి, పాండిచ్చేరి విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ శివమూర్తి రెడ్డి, విశ్రాంత ఆచార్యులు టి.వి.కృష్ణారెడ్డి జియాలజీ విభాగాధిపతి ఆచార్య సురేష్ , పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర - కుప్పం : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని, 2024 ఎన్నికల్లో కుప్పం నుంచి లక్ష ఓట్ల మెజారిటీతో గెలవడంతో పాటు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని కుప్పం మండలం నూలకుంట గ్రామంలోని మసీదులో ముస్లిం సోదరులు , తెదేపా శ్రేణులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్రం లోని ముస్లింలకు ప్రత్యేక స్థానం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని, అలాంటి తెలుగుదేశం పార్టీ వైపే రాష్ట్రంలోని ముస్లిందరూ ఉంటారని తెదేపా నేతలు పిఎస్ మునిరత్నం, డా. సురేష్ బాబు, జాకీర్ అన్నారు.

ఏ అవసరం వచ్చినా అండగా ఉంటా

- టీడీపీ నుంచి వైఎస్ఆర్సీపీలోకి వలసలు

విశాలాంధ్ర- రామచంద్రాపురం : సీఎం జగనన్న పాలనకు చంద్రగిరి నియోజకవర్గంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఫిదా అయ్యారు. సంక్షేమ పథకాల అమలు, పట్టణాలతో పోటీ పడేలా పల్లెల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులయ్యారు. శుక్రవారం ఆర్సీ పురం మండలం.. వెంకట రామాపురం పంచాయతీ మొహంతి వారి పల్లిలో ఉన్న టీడీపీకి చెందిన 45 కుటుంబాలు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సీపీలో చేరారు. ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి భరోసా కల్పించారు. మీ భవిష్యత్తుకు నా భరోసా అంటూ హామీ ఇచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్తు నాయకుడు, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పట్ల తమకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. కరోనా సమయంలో నాప్రజలు, నా కుటుంబంగా భావించి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజాసేవ చేశారని గుర్తు చేశారు. ప్రాణాలను సైతం లెక్క చేయ కుండా ప్రజల ప్రాణాలను కాపాడేం దుకు పరితపించారని తెలియజేశారు. ప్రజలకు అవస రమైన నిత్యావసర సరుకులు కోడిగుడ్లు, కూరగా యలు, పండ్లు తదితరాలు అందజేశారని తెలిపారు. అంతే కాకుండా కరోనా ను సమర్థవం తంగా ఎదుర్కొనేలా మెడిసిన్స్ అందజేశారు. ఆనందయ్య మందును స్వయంగా తయారు చేయించి ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించారన్నారు. ఇంత చేసిన మా ఎమ్మెల్యే తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీ తో గెలిపించుకుంటామని స్పష్టంచేశారు. మొహంతి వారి పల్లిలో.. ఆర్సీపురం మండలం.. వెంకట రామాపురం పంచాయతీ మొహంతి వారి పల్లిలో 45 కుటుంబాలు ఉన్నాయి. అన్ని కుటుంబాలు ఏకంగా వైఎస్ఆర్సీపీ లో చేరారు. ఇప్పటి వరకు టీడీపీ మద్దతుగా ఉన్న ఆ కుటుంబాలు వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరే కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. మహిళలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వైఎస్ఆర్సీపీ లో చేరిన వారిలో మాజీ సర్పంచ్ చిట్టిబాబు, జనార్ధన్, మని, వెంక టేష్, రాజేష్, గోపి, మాధవయ్య, సుందరం, మురళి, సుబ్బ య్య, ప్రతాప్, అయ్యప్ప, వెంకటయ్య, బాబు, సుబ్రమణ్యం తదిత రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు మాజీ ఎంపీపీ దామోదర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కుప్పం భాస్కర్ యాదవ్, రావిళ్ల వారి పల్లి పంచాయతీ కన్వీనర్ వెంకటేష్ నాయుడు, మార్కెట్ వైస్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డిజిల్లా మహిళా ఉపాధ్యక్షులు జ్యోతి, పులిగుంట కమిటీ ఛైర్మెన్ మహిధర రెడ్డి, జానకి రామ్, మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, పురుషోత్తం నాయుడు తదితరులు

తిరుపతిలో దొంగ ఓట్లు కేస్ దర్యాప్తు వేగవంతం చేయాలి

- జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

- త్వరలో దొంగ ఓట్ల వ్యవహారంపై వివరాలు త్వరలో వెల్లడిస్తామని రిటర్నింగ్ అధికారిణి జనసేన నేతలకు హామీ

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి నియోజకవర్గంలో నమోదైన దొంగ ఓట్ల వ్యవహారంపై విచారణ వేగవంతం చేయాలని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు (జేఎంసి) కోరారు. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ అయిన అదితి సింగ్ ను ఆరణి శ్రీనివాసులు, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు వసుపులేటి హరిప్రసాద్ లు కలిశారు. ఈ సందర్భంగా దొంగ ఓట్ల వ్యవహారంపై దర్యాప్తు వెంటనే పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారిణిని వారు కోరారు. ఈ వ్యవహారంలో సూత్రధారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అదితి సింగ్ ని ఆరణి శ్రీనివాసులు, హరిప్రసాద్ లు కోరారు. అలాగే దొంగ ఓట్ల వ్యవహారంకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసేలా చూడాలని ఆమెను వారు కోరారు. దొంగ ఓట్ల వ్యవహారంలో దర్యాప్తు కొనసాగుతోందని పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని అదితి సింగ్ వారికి తెలిపారు.

300 మంది మైనార్టీ సభ్యులు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - పుంగనూరు: 2024 సార్వత్రిక ఎన్నికల్లో పుంగనూరు నియోజకవర్గము. నుండి టిడిపి తరఫున పోటీ చేస్తున్న చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని వైయస్సార్ పార్టీ చెందిన మైనార్టీ మహిళలు భగత్ సింగ్ కాలనీకి చెందినవారు దాదాపు 70 మంది చేరడం జరిగింది అదేవిధంగా స్థానిక టిడిపి కార్యాలయం నందు మైనార్టీ యువకులు మైనార్టీ సభ్యులు చల్లా రామచంద్రారెడ్డి సమక్షంలో టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది వీళ్ళందరికీ టిడిపి అభ్యర్థి పార్టీ కండువాలు కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అనేక మంది యువత మైనార్టీ సభ్యులు టిడిపికి ఆకర్షితులై రాష్ట్ర అభివృద్ధి చేసుకోవాలని ముందుకు రావడం జరుగుతున్నది అన్నారు రాష్ట్ర అభివృద్ధి కోసం రాజధాని అభివృద్ధి చేసుకోవడం కోసం పోలవరం పూర్తి చేసుకోవడం కోసం పరిశ్రమలు పెట్టుబడులు తెచ్చే ఏకైక పార్టీ ఏకైక నేత నారా చంద్రబాబునాయుడు అని నమ్మి టిడిపి పార్టీలో చేరుతున్నామని పార్టీలో చేరిన వారంతా మాకు తెలియజేయడం జరుగుతున్నది అన్నారు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించడం కోసం సైనికుల పనిచేయాలని కోరడం జరిగింది టిడిపిని గెలిపించి నారా చంద్రబాబు నాయుడుకు పుంగనూరు నియోజకవర్గాన్ని బహుమతి ఇవ్వాలని అందుకొరకు ప్రతి ఒక్కరు ఇప్పటినుండి ఎన్నికల నియోజకవర్గం కష్టపడి పని చేయాలని కోరుతున్నాం అన్నారు వైయస్సార్ పార్టీ ఆగడాలు దుర్మార్గాలు దౌర్జన్యాలు అధికం కావడం తో ఆ పార్టీలో ఉన్న వారంతా ప్రజలు స్వచ్ఛందంగా టిడిపి వైపు మొగ్గు చూపుతున్నారు ఎన్నికల్లో అక్రమాలు చేసి మరల అధికారం లోకి రావాలని చూస్తున్నా వైఎస్సార్ పార్టీకి ప్రజలంతా గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి రాష్ట్ర బీసీ కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రాజు నాయకులు దేశాధి ప్రకాష్ సివిరెడ్డి పోలీస్ గిరి రామయ్య మోహన్ రెడ్డి ఖలీల్ అహ్మద్ శ్రీనివాసులు చంద్ర ప్రసాద్ రాజు మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నుండి టిడిపిలో చేరిన 35 కుటుంబాల దళితులు

- స్వాగతించిన టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్. జనసేన ఇన్చార్జి యుగంధర్

విశాలాంధ్ర - గంగాధర్ నెల్లూరు: గంగాధర్ నెల్లూరు మండల పరిధిలోని వరత్తూరు పంచాయతీకి చెందిన కాలే పల్లెలో వైకాపా నేతలు గోపాల్ రెడ్డి కోదండ రెడ్డితో పాటు నరసింగాపురం గ్రామానికి చెందిన 35 కుటుంబాల దళితులు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ జనసేన ఇన్చార్జి యుగంధర్ వీరికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాల్లేపల్లి పంచాయతీలో మీ ఇంటికి మీ తామస్ కార్యక్రమం సందర్భంగా టిడిపి నేతలు మునిరత్నం నాయుడు నాగరాజు నాయుడు దేవపత్తి ధనుంజయ నాయుడు జ్యోతి యాదవ్ నరసింహులు సోమశేఖర్ నాయుడు తులసి రెడ్డి లోకనాథం తదితరుల ఆధ్వర్యంలో వీరికి ఘనంగా స్వాగతం చేశారు. అనంతరం వీరు ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు అందజేస్తూ రానున్న శాసనసభ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. టిడిపి పాలనతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని బడుగు బలహీన రైతాంగ అభివృద్ధికి తేడాను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాస్ జిల్లా కార్యదర్శి కృష్ణం నాయుడు ఉపాధ్యక్షులు వెంకటేష్ జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం కోదండ రెడ్డి రాంబాబు రెడ్డి గణేష్ రెడ్డి వినాయక సూరి రెడ్డి తో పాటు పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌కు అవకాశం ఇస్తే మీ పిల్లలు భవిష్యత్తు నాశనమే

విశాలాంధ్ర - చంద్రగిరి: ఒక్క అవకాశం ఇచ్చి చూడండి అంటూ అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, యువత భవిష్యత్తును అంధకా రంలోకి నెట్టారని మరొక అవకాశం ఇవ్వండి అంటూ వస్తారని మరొక అవకా శాన్ని ఇచ్చి మీ పిల్లల భవిష్యత్తును మీరే చేజేతులా నాశనం చేసుకోవద్దని తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినిల్ తెలిపారు. చంద్రగిరి మండలం గంగుడు పల్లి పంచాయతీ లో మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని-బాబు షూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో విస్తృతంగా పర్యటి ంచారు. ఆయన పర్యటనలో పల్లెల్లో ఆప్యాయతలు వెల్లివిరుస్తు ప్రతి ఇళ్లు పులకరిస్తోం దని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంగుడుపల్లికి చేరుకున్న పులివర్తి వినీల్ కి టపాకాయలు కాల్చి, మహిళలు హారతులు పట్టి తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. తన తండ్రి పులివర్తి నాని ని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే మాయలో పడి మోసపోయాం మాట ఇస్తున్నాం పులివార్తి నాని గెలుపు మా బాధ్యత గతంలో జరిగిన పొరబాట్లు సరిచేసుకుంటాం ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన తలవంచం పంచాయితీలో టీడీపీ కి మెజారిటీ తీసుకు వస్తామని గ్రామస్తులు పులివర్తి వినీల్ ను మనస్పూర్తిగా మాటిచ్చారు. టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. చంద్రగిరి మండలం గంగుడుపల్లి పంచాయితీలో టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ఆధ్వర్యంలో 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు అనుబంధ సంస్థ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీగా చేరికలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ తెలుగుదేశం పార్టీలోకి భారీగా వలసలు వస్తున్నాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి సమక్షంలో శ్రీకాళహస్తి పట్టణంలోని వైసిపి నాయకులు, యువత అధి క సంఖ్యలో టీడీపీలోకి చేరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని 4 వ వార్డు వైసీపీ నాయ కులు, యువత క్లస్టర్ మిన్నల్ రవి, రాష్ట్ర కార్యదర్శి దసరదాచారి, యూనిట్ సుబ్బయ్య, వంశీ కృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువా కప్పి శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు సాయి, మధు, వందు, రాజశేఖర్, నరసింహ, మణికంఠ,శ్రీను,శివసుబ్రహ్మణ్యం,బాలాజీ, చంద్ర, మస్తాన్, గోవర్ధన్, గోపి, చైతన్య, వెంకటేష్, శరణ్య,శ్రీను, మహేష్,వారి మిత్ర బృందం 100 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలోరాంబాబు,రామూర్తి,మణి,శ్రీను,బాబు,చెంగయ్య,సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వైభవంగా వినాయక స్వామి ఆలయ కుంభాభిషేకం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : మండల కేంద్రమైన బైరెడ్డి పల్లి లోని ఇందిరమ్మ కాలనీ లో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహం ప్రతిష్ట శుక్రవారం వైభవం గా జరిగింది . స్థానిక తిప్పయ్య చార్యులు అర్చకత్వంలో జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వైఎస్ ఆర్సీపీ కార్యదర్శి క్రిష్ణ మూర్తి మరియు బైరెడ్డి పల్లి ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, సర్పంచ్ వెంకటేష్, ఉప్ప సర్పంచ్ తబ్రజ్ బాషా, ఎక్స్ వార్డ్ సభ్యులునాగరాజు, సచివాలయం కన్వీనర్ కార్తిక్ మరియు ఎక్స్ ఎంపీపీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు..

రౌడీయిజం, దౌర్జన్యం చేస్తే మీకు అండగా నేనుంటాను

– మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణ వనం మండలం సత్యవేడు నియోజకవర్గ నారాయణ వనం మండలంలోని ఎవరైనా రౌడీయిజం దౌర్జన్యం చేస్తే ఊరుకోనేదిలేదని అలా జరిగే మీకు నేను అండగా ఉంటానని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో రెచ్చగొట్టే వాక్యాలు చేశారు శుక్రవారం సత్యవేడు నియోజక వర్గంలో ప్రారంభించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ముందుగా నారాయణ వనంలో కార్యక్రమం జరిగింది నారాయణవనం క్రాస్ రోడ్డు నుంచి ప్రచార వాహనం పై వచ్చిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ గురుమూర్తి సత్తివేడు వైకాపా అభ్యర్థి నూక తోటి రాజేష్ కు స్వాగతం పలికారు ప్రచార వాహనంలో ర్యాలీగా తాతా సొరకాయల స్వామి కళ్యాణ మండపం వరకు వెళ్లారు అక్కడ టిటిడి ఆలయం ఆంజనేయస్వామి అవు దూత తాత సొరకాయల స్వామి దర్శనం చేసుకుని కార్యక్రమంలో పాల్గొ న్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇక్కడ ఓటర్లపై దౌర్జన్యం రౌడీయిజం చేస్తే ఊరుకునేది లేదని మీకు అండగా నేను ఉంటానని భరోసా ఇచ్చారు నీ మీరు నన్ను తిరుపతిలో కలవాలంటే అరగంట ముందు ఫోన్ చేస్తే చాలు అన్నారు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు గతంలో నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమ్ములు చేయకుండా ప్రజలను మోసం చేశారని అలాంటి మోసమే మళ్లీ చేయడం కోసం మూడు పార్టీలు కలిసి వస్తుందని ఎన్ని పార్టీలు కలిసిన వచ్చిన జగనే మళ్లీ సీఎం అవుతారన్నారు జగన్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చినట్టు గుర్తు చేశారు వచ్చే ఎన్నికలలో వైకాపా ఓటు వేయాలని కోరారు అంతకు ముందు ఐకప స్థానిక నాయకులు మండల కన్వీనర్ సొరకాయలు ఎంపీపీ దివాకర్ రెడ్డి ఎంపీ గురుమూర్తి ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్ ప్రసంగించారు ఈ కార్యక్రమంలో నా నాగలాపురం చెందిన నాయకులు వీరేంద్ర వర్మ బాలాజీ రెడ్డి బుజ్జి రెడ్డి గుండ్రత్నం స్థానికులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ సాయి రవి సింగిల్ విండో చైర్మన్ ఊర్రప్ప రాజా రజిని చీరాలయ్య నాగూర్ తిరువంగడం పిజీ బాబు గురుస్వామి ధర్మయ్య మోహన్ మనోహర్ ఢిల్లీ పళణి రెడ్డి సుబ్రహ్మణ్యం యాదవ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన ముఖ్యమంత్రిని మరోసారి ఆశీర్వదించండి

- వైఎస్ఆర్సిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర- సత్యవేదు: గత ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సత్యవేడు బేరిశెట్టి కళ్యాణమండపం ప్రాంగణంలో వైఎస్ ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథులుగా తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి,సత్యవేడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూక తోటి రాజేష్,స్థానిక ఎంపీపీ ప్రతిమ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ఆర్థిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసామన్నారు. తద్వారా సంక్షేమ పథకాల లబ్ధి ప్రతి కుటుం బానికి చేరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇందులో భాగంగానే వైయస్సార్ ఆసరా పథకంలో నాలుగు విడతలుగా రాష్ట్రంలో 25 వేల 570 కోట్ల రూపాయల సొమ్ము నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందన్నారు. నగదు బదిలీ ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి సొమ్ము జమ చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. గతంలో రైతు రుణాలు మాఫీ చేస్తామని చెప్పి రైతులను నట్టేట ముంచిన ఘనత చంద్రబాబుకు దక్కిందన్నారు. అందువల్ల చంద్రబాబు చెప్పే మోసపూరిత మాటల భ్రమలో పడోద్దని ఆయన కోరారు. ఎంపీ డాక్టర్ గురుమూర్తి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడిం దన్నారు. ఈ కార్యక్రమంలో మండ లంలోని పలువురు నాయకులు, ఎంపీటీసీలు సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బియ్యపుమధు ప్రలోభాలకు లొంగకండి

అధికారులు నిష్పక్షపాతంగా పనిచేయాలి

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ప్రజలు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ప్రలోభాలకు లొంగకూడదని... ఎన్నికల వేళ అధికారులు నిష్పక్ష పాతంగా పని చేయాలని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరులోని తన స్వగృహంలో శుక్రవారం ఆయన పాత్రికే యుల తో మాట్లాడారు. ఓట్లు వేయించ గలిగే నాయకు లను బియ్యపు మధుసూదనరెడ్డి రాజీవ్‌నగర్‌లో ప్లాట్ల పేరుతో ప్రలోభ పెడుతున్నారన్నారు. ఐదేళ్ల పాటు వారిని పట్టించుకో కుండా ఎన్నికల వేళ వారిని మభ్య పెడుతున్నారన్నారు. ఓట్లును ప్రభావితం చేయగలిగే నేతలకు పది నుంచి ఇరపై ఫ్లాట్లు ఇస్తామని ఆశ చూపుతున్నా రన్నారు. ఎన్నికల నిబంధనలు కాలరాస్తూ తహసీ ల్దార్ల సీళ్లు తయారు చేయించుకుని... పూర్వ తహసీల్దార్ల పేరుతో పట్టాలు సిద్ధం చేస్తున్నారని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపిం చారు. తమకు అందిన సమాచారం మేరకు 1,650 పట్టాలు ఇలా సిద్ధం చేశారన్నారు. ఓ ప్రైవేటు లాడ్జిలో కూర్చుని... అక్కడకు నేతల ను పిలిపించుకుని పది ప్లాట్లు ఇస్తా... ఇరవై ప్లాట్లు ఇస్తా... తన కోసం పని చేయాలని వారిని మభ్యపెడుతున్నారన్నారు. ఐదేళ్ల పాటు పట్టించుకోని బియ్యపు మధుసూదనరెడ్డి.... ఎన్నికలు నలభై రోజులు ఉండగా నేతలను గొర్రెల్లాగా కొనుగోలు చేయడానికి ప్రయత్నించడం బాధాకర మన్నారు. ప్రజలు, నేతలు ఇది గమనించాలని ఆయన కోరారు. నేతలను, ప్రజలను ప్రలోభ పెడుతూ బియ్యపు మధుసూదనరెడ్డి తప్పుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రజలు, నేతలు బియ్యపు మధు చేస్తున్న ప్రలోభాలకు లొంగవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే ఆ ప్లాట్లే అబద్ధమన్నారు. అవన్నీ బోగస్ ప్లాట్లు అన్నారు. ఇటీవల ఇంటి పట్టాల పేరుతో రేణిగుంట వాసులకు ఏం చేశారో ప్రజలకు తెలుసన్నారు. ఒక ప్లాటుకు 20 పట్టాలు ఇస్తూ బియ్యపు మధుసూదనరెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రజలు ఇది గమనించి మోససోవద్దని ఆయన సూచించారు. టీడీపీ అధికారంలోకి వస్తే నకిలీ పట్టాల బాగోతం బయట పెడతామన్నారు. అర్హులైన వారికి ఇంటి పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తామని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇక శ్రీకాళహస్తి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రవిశంకర్ రెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నందున ఎన్నికల కమిషనుకు ఫిర్యాదు చేశామన్నారు. రవిశంకర్ రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. శ్రీకాళహస్తిలో ఇన్ని అక్రమాలు, ప్రలోభాలు చేస్తున్న రిటర్నింగ్ అధి ,కారిగా ఉన్న రవిశంకర్ రెడ్డి సంబంధిత అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. ఇక వలంటీర్లు ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకునే విధంగా కమిష నకు ఫిర్యాదు చేస్తామ న్నారు. వలంటీర్లు వారి ఇష్ట ప్రకారం ఓటు వేసుకోవచ్చుని... అయితే ఒక పార్టీకి మద్దతుగా పని చేయవద్దని ఆయన కోరుకున్నారు. వాలం టీర్లు అంటే తమకు ఎంతో గౌరవం ఉందన్నారు. ఇక శ్రీకాళహస్తి ప్రాంతంలో నిబంధనలు ఉల్లంఘించి పని చేస్తున్న పోలీసు అధికారులపై ఇప్పటికే ఎన్నికల కమిషనుకు ఫిర్యాదు చేశామన్నారు. వివాదాస్పదంగా వ్యవహరించే అధికారులపై ఎన్నికల కమిషను చర్యలు తీసుకుంటుందన్నారు. ఇది గమనించి అధికారులు విధులు నిర్వర్తించాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు.

ఎన్నికల ప్రచారం, ప్రకటనలకు ఎంసిఎంసి అనుమతులు తప్పనిసరి

- జిల్లా ఎన్నికల అధికారి

విశాలాంధ్ర -చిత్తూరు: సార్వత్రిక ఎన్నికలు 2024 సంబంధించి ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనల నిమిత్తం మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం సి ఎం సి) అనుమతి తప్పనిసరి అని, జిల్లా సచివాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు ఎంసిఎం సి ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షణ్మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఛైర్మన్ గా, ఏఆర్ఓ గా డిఆర్ఓ బి. పుల్లయ్య, సభ్యులుగా సోషల్ మీడియా ఎక్స్పర్ట్ నాగేశ్వరరావు, ఏఈఐఈ, సెంట్రల్ గవర్నమెంట్ ఐ అండ్ బి మినిస్ట్రీ ఆఫిషియల్ బి.కె.సుధాకర్, ఎన్ఐసి డిఐఓ, మీడియా తరఫున ప్రతినిధులుగా సి.ప్రభాకరరావు, హన్స్ ఇండియా రిపోర్టర్, శ్రీనివాసమూర్తి, రిపోర్టర్, విశాలాంధ్ర, మెంబర్ సెక్రెటరీగా బి. పద్మజ, డి ఐ పి ఆర్ ఓ లు వ్యవహరిస్తారని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, ప్రైవేట్ ఎం ఎఫ్ లు లలో ప్రసారం కొరకు ఎన్నికల కోడ్ అమలు రోజు నుండి, ప్రింట్ మీడియాలో ప్రకటనల కొరకు పోలింగ్ ముందు రోజులు, పోలింగ్ రోజున ప్రకటనల కొరకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రసార అనుమతుల కొరకు వచ్చే పొలిటికల్ అడ్వర్టైజ్మెంట్ లను ఎన్నికల నిబంధనల మేరకు ఉన్నవి లేనివి పరిశీలించి ప్రీ సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రీ సర్టిఫికేషన్ కొరకు వచ్చే దరఖాస్తులను వరుస క్రమం ప్రకారం అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని ఎంసిఎంసి అనుమతులు లేకుండాప్రసారంచేసేవారిపైచట్టప్రకారంచర్యలుతీసుకోవడంజరుగుతుందన్నారు.

వాలంటీరుపై వేటు - కండక్టరుకు నోటీసు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం రావిళ్లవారికండ్రిగలో వైసీపీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి వెంట ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వాలంటీరు పెమ్మిగారి లతను విధుల నుంచి తొలగించినట్లు ఏర్పేడు ఎంపీడీవో గిడ్డయ్య శనివారం తెలిపారు. కాగా ఇదే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో కండక్టరు పెమ్మిగారి మురళికి నోటీసు ఇచ్చినట్లు డిపో మేనేజరు రాజవర్ధన్ రెడ్డి తెలిపారు.

కాంట్రాక్టు ఉద్యోగిపై వేటు

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి హెచ్. ఐ .వి/ఏ.ఆర్.టి సెంటర్ నందు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయు డి. కృష్ణమూర్తి, ఏ ఆర్ టి కౌన్సిలర్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ని ఉల్లంఘించిన కారణంగా విధుల నుండి పూర్తి గా తొలగిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్ శుక్ర వారం ఒక ప్రకటన లో తెలిపారు.

కేజ్రీవాల్ అరెస్ట్ దారుణం : కేంద్ర మాజీ మంత్రి

విశాలాంధ్ర -తిరుపతి: ఢిల్లీ ముఖ్యమంత్రి, అధ్యక్షుడు కేజ్రీవాల్ అరెస్ట్ దారుణమని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ పేర్కొన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడడంతో ఇండియా కూటమిని ఎదుర్కొనే శక్తి లేక భారతీయ జనతా పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడి, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి కేజ్రీవాలను అరెస్టు చేయించిందని అన్నారు.పలువురు ముఖ్యమంత్రులు తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని, వారిపై అనేక కేసులు నమోదయిందని తెలిపారు. కేజ్రీవాల్ అరెస్ట్ లో వేగంగా ప్రభుత్వ యంత్రాంగం కదిలిందని, మిగిలిన ముఖ్యమంత్రుల విషయంలో ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తు oదని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఇండియా కూటమి ఘన విజయం సాధించడం ఖాయన్నారు. ప్రజాసామికంగా వ్యవహరిస్తున్న బిజెపికి ప్రజా కోర్టులో పరాజయం తప్పదన్నారు. కేజ్రీవాల్ అరెస్టు తొందరపాటు చర్యని, అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు.

పైప్ లైన్ పనులను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణానికి మంచినీరు సరఫరా అవుతున్న పైప్ లైన్ ధ్వంసమైంది. దీంతో పట్టణంలో ఐదు రోజులుగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో పట్టణ ప్రజలు మంచినీటికి కటకటలాడ పోయారు. ఐదురోజుల క్రితం తురిమెర్ల గ్రామం వద్ద పైప్ లైన్ ధ్వంసమైంది. ఆ పైప్ లైన్ మరమ్మతులు చేపట్టగా మళ్లితోట వద్ద నాలుగు చోట్ల లీకులు రావడంతో మంచినీటి సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో మున్సిపల్ కమిషనర్ అన్నవరం వెంకటేశ్వర్లు శుక్రవారం సంఘటనా స్థలానికి చేరుకుని పనులను పర్యవేక్షించారు.

తెలుగుదేశం పార్టీలో చేరిన వైసిపి యువత

విశాలాంధ్ర -చిత్తూరు: చౌడేపల్లి మండలం చారాల దుర్గ సముద్రం పంచాయతీలకు చెందిన పలువురు వైసిపి యువ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి (బిట్టి) ఆధ్వర్యంలో పంచా యతీ కేంద్రం చారాల నందు ఆ పార్టీ పుంగనూరు నియోజకవర్గ అభ్యర్థి చల్లా రామచం ద్రారెడ్డి (బాబు) తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదే శం పార్టీ యువతకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు రాబోయే ఎన్నికల్లో యువతి యువకులు తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగ అవకాశాలు మెం డుగా ఉంటాయని ఆయన అన్నారు. చారాల దుర్గ సముద్రం కు చెందిన పృథ్వీ రెడ్డి నరేంద్ర రెడ్డి మంజునాథరెడ్డి ఆర్ వి మనీ చంద్రశేఖర్ రెడ్డి పరమేష్ వారి అనుచరులు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు పతిరాజు ఆవుల రామచంద్రయ్య వెంకటరమణ ముని వెంకటప్ప విజయభాస్కర్ రెడ్డి, పంజాని పల్లి బాబు నాయుడు అడివి రమణ పవన్ కుమార్ దాదేపల్లి గనీ వేలూరు సుబ్రహ్మణ్యం బోయకొండ సుబ్బు తెదేపా జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనుమరుగయ్యే దుస్థితిలో చెరకు గానుగ పరిశ్రమ

- ఆవేదన వ్యక్తం చేసిన మాజీ మంత్రి

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : కనుమరుగయ్యే దుస్థితికి చెరుకు గానుగలు చేరుకున్నాయని మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బైరెడ్డిపల్లి మండలంలోని కమ్మనపల్లి పంచాయతీ పరిధిలో గల గోపాలపురం, జోగిండ్లు, ఎర్ర కదిరేపల్లి, కమ్మనపల్లి హరిజన వాడ, కమ్మనపల్లిలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగం గా శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కమ్మనపల్లి లో నడుస్తున్న ఓ గానుగ పరిశ్రమను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కాసేపు చెరకు రైతులతో గడిపారు. గతంలో ఎక్కడ చూసినా చెరుకు పంటలతో గానుగ పరిశ్రమలు దర్శనమిస్తుండేవని ప్రస్తుతం మచ్చుకైనా కనిపించడం లేదన్నారు. నీటి కొరతతో రైతులు చెరకు పంట వైపు మొగ్గు చూపకపోవడమే ప్రధాన కారణంగా తెలుస్తోందన్నారు. ఏదేమైనా గతంలో ఎంతోమందికి ఉపాధిగా నిలిచి నేడు దయనీయస్థితిలో చూస్తూండడం బాధాకరమ న్నారు. భవిష్యత్ లో మాత్రం బెల్లం పరిశ్రమలకు విపరీతమైన డిమాండ్ ఉంటుందని కనీసం కొద్ది మంది రైతులైనా ఈ పంటను కొనసాగిస్తే బాగుంటుందని ఆయన కోరారు. అనంతరం గతంలో జరిగిన జ్ఞాపకాలను నాయకులతో కలసి ఆయన నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల టిడిపి అధ్యక్షులు బి కిషోర్ గౌడ్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పలమనేరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు భువనచంద్ర గౌడ్, ఐల్లూరు టిడిపి నాయకులు చంద్రారెడ్డి కృష్ణారెడ్డి, అమర్నాథ్ రెడ్డి జనసేన నాయకులు టిడిపి నాయకులు, కార్యకర్తలు.పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీ - వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం తిరుపతి- పీలేరు ప్రధాన రహదారి నాగయ్య గారి పల్లి మలుపు నారాయణ జూనియర్ కళాశాల సమీపంలో వృద్ధురాలిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్ర రక్త గాయాలై వృద్ధురాలు మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి చిత్తూరు జిల్లా రొంపిచర్ల మండలం బోయపాటి వారి పల్లి కు చెందిన కె.సాలమ్మ (63) గురువారం సాయంత్రం తన స్వగ్రామం నుండి కుమారుడు ఉంటున్న చంద్రగిరి మండలం రామిరెడ్డి పల్లె పంచాయతీ వైకుంఠపురం ఎస్టీ కాలనీకి ఆటోలో బయలుదేరింది. రాత్రి 7:30 గంటల సమీపంలో నాగయ్య గారి పల్లి మలుపు వద్ద రహదారిలో ఆటో దిగిన సాలెమ్మ రహదారి దాటుతూ ఉండగా తిరుపతి నుంచి పీలేరు వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు అతివేగంగా సాలెమ్మను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో సాలమ్మ ముక్కు నోరు తలకు తీవ్ర రక్త గాయాలు కావడంతో స్థానికులు ఆటోలో సమీపంలోని నారావారిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే ఆమె మృతి చెందినట్లు ధృవీకరించారు. సాలెమ్మ కుమారుడు ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించి ఎస్సై రవీంద్ర నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

- గురుసాల కిషన్ చంద్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: పోలీసుల వేధింపులకు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన బాధిత కుటుంబానికి అండగా ఉంటామని టిడిపి నియోజక వర్గ యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ అన్నారు.శుక్రవారం మండలంలోని మర్రిమాకుల కండ్రిగ లో చంద్రశేఖర్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రశేఖర్ మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ క్రమంలో బాధిత కుటుంబానికి సానుభూతిని ప్రకటిస్తూ 5వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు చాణిక్య ప్రతాప్,మండల బిసి సెల్ అధ్యక్షులు ప్రసాద్,బోనుపల్లి సురేష్,సుజన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి గెలుపు కోసం శబరిమలై యాత్ర

విశాలాంధ్ర - సదుం : సదుం మండలంలోని తాటిగుంటపాలెం పంచాయతీ ఎర్రగుంట్ల వారి పల్లి కి చెందిన గిరిధర్ రెడ్డి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి అభిమాని ఈ అభిమానంతో గిరిధర్ రెడ్డి రానున్న ఎన్నికలలో పెద్దిరెడ్డి కుటుంబం సభ్యుల గెలువు కోసం ఆయన శబరిమలై యాత్ర చేపట్టారు తన అనుచరులతో కలిసి శబరిమలై చేరుకున్న ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వచ్చే ఎన్నికలలో పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులు అత్యధిక మెజారిటీతో గెలవాలని ప్రజలకు ఇంకా ఎంతో మేలు చేయాలని వారు ఆరోగ్యంతో నూరేళ్ల సంతోషంగా ఉండాలని ఈ యాత్రను ప్రారంభించినట్లు గిరిధర్ రెడ్డి తెలిపారు.

రైజింగ్ ఇండియా ఫండ్‌ను విడుదల చేసిన టాటా ఏఐఏ

విశాలాంధ్ర - తిరుపతి : దేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఏఐఏ), టాటా ఏఐఏ రైజింగ్ ఇండియా ఫండ్‌ను విడుదల చేసింది, ఈ సందర్భంగా టాటా ఏఐఏ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ హర్షద్ పాటిల్ మాట్లాడుతూ టాటా ఏఐఏ అందించే యుఎల్ ఐపి ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడం ద్వారా భారతీయ ఈక్విటీ మార్కెట్ దీర్ఘకాలిక వృద్ధి సంభావ్యత నుండి మా వినియోగదారులు ప్రయోజనం పొందుతున్నారు. బాటమ్-అప్ స్టాక్ ఎంపిక విధానంతో, మా పాలసీదారులకు శాశ్వత విలువ, రాబడిని అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు. టాటా ఏఐఏ ఉత్పత్తులు, ప్రతిపాదనల విభాగం ప్రెసిడెంట్ - సిఎఫ్ ఓ, హెడ్ సమిత్ ఉపాధ్యాయ మాట్లాడుతూ, "ఈ కొత్త ఫండ్ ఆఫర్, టాటా ఏఐఏ రైజింగ్ ఇండియా ఫండ్ ను , ప్రో-ఫిట్, పరమ్ రక్షక్ సొల్యూషన్, పరమ్ రక్షక్ ప్లస్ సొల్యూషన్ మొదలైన మా ప్రత్యేకమైన పరమ రక్షక్ సిరీస్‌తో పాటు పొందవచ్చు అన్నారు. కొత్త ఫండ్ ఆఫర్‌తో వినియోగ దారులు పిఆర్ సిరీస్ ప్రతిపాదనను చాలా ఆకర్షణీయంగా కను గొంటారని, వారి పెట్టుబడి, బీమాను అందుకుంటారని తెలిపారు. వినియోగదారులు దీని సద్విని చేసుకోవాలని కోరారు.

నీరు పొదుపు చేయండి, భూగర్భ జలలను కాపాడండి

- నీరు వృధా చేయడం భావితరాలకు నష్టం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్య పాలెం మండలం రాచర్ల పంచాయతీ లో శుక్రవారం అపోలో పరిశ్రమ సౌజన్యంతో రియల్ చారిటీ బుల్ ట్రస్ట్ వారు ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమం ను నిర్వహించారు నీరు పొదుపు అనే అంశం పై ఎంపీపీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఆధ్వర్యంలో 70 మంది బడి పిల్లలకు ప్రపంచ జల దినోత్సవం లోగో ఉన్న టీషర్ట్ తొడిగి కార్యక్రమం చేపట్టారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అపోలో పరిశ్రమని ఎస్ ఆర్ కో ఆర్డినేటర్ లీఫిన్ మాట్లాడుతూ నీటి ని పొదుపు చేయుట ద్వారా జగతికి మేలు చేసిన వారమవుతామని అదేవిధంగా ఈ రోజు ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా రాచర్ల పంచాయతీ ప్రాంతం లో ఎంపీపీ స్కూల్ లో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో రియల్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్స్ డాక్టర్ ఎస్ లారెన్స్, లక్ష్మి,స్కూల్ ఉపాధ్యాయులు. అక్కరపాకం రమేష్, గ్రీన్ అంబాసిడర్ లు తదితరులు పాల్గొన్నారు.

రాయలచెరువును ప్రాజెక్టుగా రూపొందిస్తాం: పులివర్తి నాని

విశాలాంధ్ర - రామచంద్రాపురం: తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే మండలంలోని రాయల చెరువును ఒక ప్రాజెక్టుగా రూపొందిస్తామని తెదేపా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు.శుక్రవారం మండలంలోని సి కె పల్లి పంచాయతీలో చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మీ ఇంటి వద్దకు..మీ పులి వర్తి నాని కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పులి వర్తి నాని గడప గడపకు వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మళ్ళీ రాష్ట్రం అభివృద్ధి లో ముందుకెళ్లాలంటే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు ను ఎమ్మెల్యే గా నన్ను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం పులి వర్తి నాని మాట్లాడుతూ రాయల చెరువు ముంపు వల్ల ముంపు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నా రని , తెదేపా అధికారంలోకి వచ్చి న తర్వాత రాయల చెరువు ముంపు గ్రామాలకు నష్టపరిహారం చెల్లించి, రాయలచెరును ప్రాజెక్టుగా చేస్తామన్నారు. అలాగే రోడ్లు కూడా అధ్వానంగా ఉన్నా యని అధికారంలోకి రాగానే రోడ్లన్నీ కూడా బాగు చేస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి, చిన్నబాబు, కొట్టే నరసింహా రెడ్డి, రావిళ్ళగిరిబాబు,నాయకులు ముచ్చేలి డిల్లీ నాథ్ రెడ్డి,చిరంజీవి రెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, కొట్టే గిరిధర్ రెడ్డి, కొట్టే ధనంజయ రెడ్డి, కొల్లం గుంట ముని రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి,కుప్పారెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, దినేష్ రెడ్డి, లెక్కల సురేంద్ర నాయుడు, మహేష్ నాయుడు,సి రవి,మధు,ప్రభాకర్, ,బాబయ్య, , జనసేన ,భాజపా నాయకులు జనార్ధన్ నాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలింతలు , గర్భవతులకు అవగాహన

విశాలాంధ్ర-చిల్లకూరు: గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు, మండల పరిది,వల్లిపేడు సచివాలయం, అంగన్వాడీ-2 పరిదిలోని బాలింతలు,గర్భవతులకు పోషణ్ పక్వాడా పథకం ద్వారా అందచేస్తున్న ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహారం, 1000 రోజుల మహిళా సంరక్షణ కార్యక్రమం, శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్. ఆదినారాయణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ప్రసన్నరాణి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అన్నింటిని అందచేసి పర్యవేక్షణ చేస్తున్న విషయం తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ భువనేశ్వరి , మహిళా సంరక్షణకార్యదర్శి బి. శశి , అంగన్వాడీ కార్యకర్తలు, కే.మస్తానమ్మ , బి. వాణి, ఏ. పరమేశ్వరి , ఆశా కార్యకర్తలు ధనమ్మ , కస్తూరమ్మ ,లక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

ఇంటింటా రెబల్ టిడిపి నాయకుడు జె డి రాజశేఖర్ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం :తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తులవల్లం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తో కాలసి జెడి రాజశేఖర్ బత్తులవల్లం గ్రామ శివాల యంలో పూజలు నిర్వహించి ప్రారంభించారు కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన స్థానిక నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. తర్వాత ఇంటింటికి వెళ్లి జె డి రాజశేఖర్ 2024 ఎన్నికలలో తనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బత్తలవల్లం ప్రజలు శాలువా పూల మాలతో సన్మానం జరిగింది. జె డి రాజశేఖర్ 2024లో సత్యవే డు నియోజకవర్గానికి గ్యారెంటీగా మీరే ఎమ్మెల్యే అంటూ నినా దాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తడ చెల్లయ్య బిగువు పోలయ్య వేణు నాగరాజు దేవేంద్ర దిలీప్ జయరామయ్య గోపి తదుపరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఆశీర్వదించండి :బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అభివృద్ధిని ఆశీర్వదించాలని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. తొట్టంబేడు మండలం గుండేలిగుంట పంచాయతీలో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో తన భర్త బొజ్జల వెంకట సుదీర్ రెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తారన్నారు. ప్రతి ఓటరు తన భర్తను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళినాయుడు, మాజీ జడ్పీటీసీ వెంకటాచలం, జయచంద్రనాయుడు, మునిరత్నం, కొట్టే సాయి, మహేష్, గ్రామ నాయకులు బయ్యారెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, శంకర్ రెడ్డి, లోకనాథం, యానాదియ్య, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృత్తి విద్యా కోర్సులపై అవగాహన

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : మండలంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల యందు విద్యార్థులకు వృత్తి విద్యా కోర్స్ ల పై అవగాహన కార్యక్రమాలను ప్రిన్సిపాల్ టి ఎస్. అనిత ఆధ్వర్యం లో శుక్రవారం నిర్వహించారు . వృత్తి విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు మదర్ థెరిస్సా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళా శాల ఆధ్వర్యంలో నైపుణ్యం శిక్షణ తరగతులను నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వృత్తి విద్య కోసం సంబం ధిం చిన పరిజ్ఞానాన్ని వివిధ పరికరాల ద్వారా కల్పించారు ఈ కార్యక్రమం ఒకేషనల్ కో ఆర్డినేటర్స్ పీ.నాగరాజు , బి.మల్లికార్జున రావు, కే.రమేష్ మరియువృత్తి విద్యా శిక్షకుడు ఎన్ .శ్రీనివాస రావు ఆధ్వర్యం లో జరిగింది.

మత్తులో ముంచుతున్న జగన్ రెడ్డి

-డా.యం.ఉమేష్ రావు నెమళ్ళూరు బుజ్జి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: భారతదేశంలోనే అత్యంత అసమర్థ పాలకుడిగా కీర్తి గడించిన జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తన తప్పులను ప్రజలు ప్రశ్నించకుండా ఉండాలన్న భారీ కుట్రతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకాన్ని మత్తులో ముంచుతున్నాడని తెలుగు దేశం పార్టీ, బిసి విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.ఎన్నికల వేళ 25,000వేల కిలోల డ్రగ్స్ సరఫరా చేసుకోవలసిన అవసరం ఎవరికి వచ్చిందో జగన్ రెడ్డి చెప్పాలని, గత ఐదేళ్ల పాలనలో ఇలా దిగుమతి చేసుకొని విశాఖను డ్రగ్ క్యాపిటల్ గా మార్చేసిన మాఫియా డాన్ ఎవరో జగన్ చెప్పాలని ఉమేష్ డిమాండ్ చేశారు..డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడానికి వచ్చిన సిబిఐ, నార్కోటిక్స్ అధికారులను ఏపీ పోలీసులు, అధికారులు సహకరించకుండా అడ్డుకోవడంలో వైకాపా ప్రభుత్వం హస్తం ఉందని తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి ఆరోపించారు.గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ని డ్రగ్స్ క్యాపిటల్గా మార్చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదే అని, బ్రెజిల్ నుంచి విశాఖకు చేరిన 25,000 వేల కిలోల డ్రైడ్ ఈస్ట్ ఎవరి సహాయ సహకారాలతో వచ్చిందో తేల్చడానికి నిష్పాక్షికంగా విచారణ జరపాలని నెమళ్ళూరు బుజ్జి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు షేక్ జిలానీ, ప్రొఫెషనల్ వింగ్ తిరుపతి పార్లమెంటు నాయకుడు గణేష్, బిసి విభాగం నాయకుడు శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు పెద్ద చెరువును ఉద్యానవనంగా మారుస్తా

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశావహులు బి.శివశంకర్ వెల్లడి

విశాలాంధ్ర - పలమనేరు : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే పలమనేరు పెద్ద చెరువును ఉద్యానవనముగా మారుస్తానని పలమనేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశావహులు బి.శివశంకర్ వెల్లడించారు శుక్రవారం తమ పార్టీ కార్యకర్తలతో కలిసి పెద్ద చెరువు కట్ట వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు పలమనేరు పెద్ద చెరువును సుందరీకరణ పనులలో భాగంగా చెరువు ను ఒక ద్వీపం లాగా బెంగళూరు తరహాలో అభివృద్ధి చేసుకొని బోటులు పెట్టుకుంటే ఆదాయాన్ని సృష్టించుకోవచ్చన్నారు. దానితోపాటు వాకర్స్ కు కూడ ఉపయోగకరంగా ఉంటుందన్నారు .ఇలాంటి అభివృద్ధి పనులలో పార్టీలకు అతీతంగా టిడిపి,వైసిపి పార్టీ లు ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. ఓట్లు గురించే కాకుండా పట్టణాభివృద్ధికి సమిష్టి గా సమస్యలపై దృష్టి సారించాలన్నారు.రానున్న ఎన్నికల్లో ఎవరు గెలిచినా పలమనేరు అభివృద్ధి పనులు లో ఏకమై పలమనేరు ను భారతదేశంలో ఒకటి గా నిలుపుకునేందుకు కృషి చేయాలని కోరారు.మనమందరం ప్రజలకు సేవ చేయటానికే రాజకీయాలలోకి వచ్చామని గుర్తు చేశారు.పలమనేరు అభివృద్ధి పథంలో తీసుకెళ్లే సమయం ఆసన్నమైందని ఈ సమయం మించిపోతే మరి ఎప్పుడు చేయలేమని అందుకోసం కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు. నేను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశావహులు గా ఉన్నానని పెద్దల ఆశీర్వాదంతో ఎన్నికల్లో గెలిపించి భావితరాల భవిష్యత్తు కోసం కృషి చేస్తానని తెలిపారు.అనంతరం మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు ఆయన వెంట రాష్ట్ర పిసిసి మెంబర్ పై రోజ్ తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

ముగిసిన 'ఏక్ భారత్... శ్రేష్ట భారత్ ' కార్యక్రమం

విశాలాంధ్ర-ఏర్పేడు: ఏర్పేడు మండలంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్ (ఐఐఎస్ఈఆర్) విద్యార్థులు చేపట్టిన ఏక్ భారత్... శ్రేష్ట భారత్ కార్యక్రమం శనివారం త్రిపురలో ముగిసినట్లు ఆ విద్యా సంస్థ అధికారులు తెలిపారు, ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. అంతకు మునుపు త్రిపురకు చెందిన 50మంది విద్యార్థుల బృందం ఐదు రోజుల పాటు ఏపీలో పర్యటిస్తూ ఏర్పేడు ఐసర్ కు వచ్చారు. ఇక్కడ వీరు పర్యాటకం, సంప్రదాయాలు, అభివృద్ధి, టెక్నాలజీ, ప్రజలు-ప్రజల మధ్య అనుసంధానం అనే అంశాలపై చర్చించారు. అనంతరం ఈ విద్యార్థులను శ్రీహరికోటలోని షార్, గాదంకి వద్ద గల భారత వాతావరణ కేంద్రం, శ్రీసిటీ పారిశ్రామిక వాడ, గుడిమల్లం, తిరుమల, ఐఐటీ, ఎస్ వోఎస్, కలంకారీ కేంద్రాలకు తీసుకెళ్లారు. వాటి ప్రాముఖ్యతను గురించి ఆయ విభాగాల వారు విద్యార్థులకు వివరించారు. అనంతరం ఈ విద్యార్థులు తిరుపతి కలెక్టరు డాక్టర్ లక్ష్మీశను కలిశారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకత, భౌగోళిక అంశాలను గురించి తెలుసుకున్నారు. అనంతరం తిరుపతి ఐసర్ విద్యార్థులను త్రిపురకు తీసుకెళ్లారు. అక్కడ విద్యార్థులు బంగ్లాదేశ్ సరిహద్దు, ఉజ్జయంత ప్యాలెస్ సందర్శించారు. ఇంతటితో వీరి పర్యటన ముగిసింది.

శ్రీ విద్యా డిగ్రీ కళాశాల జాబ్ మేళాలో 247మంది ఉద్యోగాలకు ఎంపిక

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపాలిటీ, గోవింద పాలెం లోని శ్రీ విద్యా డిగ్రీ మరియు ఎంబీఏ కళాశాలలో శనివారరం మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ నిర్వహించిన జాబ్ మేళాలో 20 కంపెనీలలో ఉద్యోగాలకు 532మంది పాల్గొనగా వివిధ దశలలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 247మంది అభ్యర్థులు నియామకం చెందినట్లు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఏ పి ప్రోగ్రాం మేనేజర్ సిహెచ్ మోహన్, మరియు చిత్తూరు జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ పి.వెంకట ప్రసాద్ తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీలకు సంబంధించిన హెచ్ ఆర్ మేనేజర్లు ఎన్నికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ విద్యా కళాశాల చైర్మన్ జి.ఉమామహేశ్వర్, ప్రిన్సిపాల్ యం.మాణిక్యం మరియు అధ్యాపకులు పాల్గొని ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులను అభినందించారు.

నేడు సదుం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం

విశాలాంధ్ర - సదుం : పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సూచనల మేరకు సదుం మండల గ్రామ సర్పంచులు, ఎంపిటీసీలు, వైస్ ఎంపీపీలు , సింగల్ విండో అధ్యక్షులు అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, వాటరషెడ్ చైర్మన్లు మరియు కమిటీ సభ్యులు, వైస్ చైర్మన్లు, సదుం మండల పరిధిలోని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులు , పెద్దిరెడ్డి కుటుంబ అభిమానులు, పార్టీ సీనియర్ నాయకులతో అతి ముఖ్య మైన సమావేశానికి ఆహ్వానిస్తున్నాం. ఈ ముఖ్యమైన సమావేశానికి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పెద్దిరెడ్డి , పుంగనూరు నియోజకవర్గం పరిశీలకులు శ్రీ జింకా చలపతి , సదుం జడ్పీటీసీ శ్రీ సోమశేఖర రెడ్డి , ఎంపీపీ శ్రీ ఎల్లప్ప హాజరు అవుతారు.రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , మిథున్ రెడ్డి విజయమే లక్ష్యంగా ప్రచార కార్యక్రమ ప్రణాళిక మేము సిద్ధం... మా బూత్ సిద్ధం తో ఓటర్ ముందుకు ఎలా వెళ్లాలో మీయొక్క విలువైన సలహాలు, సూచనల కొరకు సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతోంది. కావున అందరూ తప్పక పాల్గొనవలసిందిగా కోరడమైనది ఉదయం 10:30 గంటల బృందావన్ ఫంక్షన్ హాలు, కొత్త సప్తగిరి గ్రామీణ బ్యాంకు లైన్, సదుం.

కేంద్ర బలగాలతో మార్చ్ ఫాస్ట్

విశాలాంధ్ర – చిట్టమూరు : మండల పరిధిలోని మల్లాం,కోగిలి, సోము సముద్రం, చిట్టమూరు,మెట్టు పలు గ్రామాలలో వాకాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ డిఎస్పి ముఖేష్ తో కలిసి కేంద్ర బలగాలు పలు గ్రామాలలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో సిఐ హరికృష్ణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల వలన ప్రజలు తమ ఓటును ప్రశాంతంగా తమకు నచ్చిన వారికి వేసుకోవచ్చు అని ఇది మొదలుకొని ఎన్నికల నిబంధనలు వర్తిస్తున్నాయి కనుక ఎక్కడ జనాలు గుంపులు గుంపులుగా ఉండరాదని ఏవైనా సభలు సమావేశాలు గ్రామాలలో నిర్వహించాలన్న గ్రామాలలో ఏవైనా దేవత ఊరేగింపులు జరపాలన్న తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొంది వారి సూచనల మేరకే నడుచుకోవాలని సిఐ హరికృష్ణ తెలిపారు.అనంతరం కేంద్ర బలగాలతో వచ్చిన డీఎస్పీ వారిని వెంటబెట్టుకొని ప్రతి గ్రామంలో వీధి వీధిన తిరిగారు వీరి వెంట చిట్టమూరు,వాకాడు ఎస్సై లు మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర – గూడూరు : పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రలయ ఆధ్వర్యంలో గూడూరు లోని డీఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ చాగణం గౌరిశంకర్, సీఈఓ సీతారామ నాయుడు గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలకు సీనియర్ కంటి వైద్య నిపుణులైన అనుభవం గల స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీలత ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేస్తామన్నారు. రోగులకు ఉచిత కంటి అద్దాలు, ఉచితంగా ఆపరేషన్ లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ట్రస్ట్ ఏఓ కృష్ణ గల్లా, అరవింద్ నేత్రాలయ సిబ్బంది జీవన్ పాల్గొన్నారు.

వైసిపి లో చేరిక

విశాలాంధ్ర – పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ 14 వ వార్డుకు సంబంధించిన సుమారు 14 తేదేపా కుటుంబాలను వైసీపీ కార్యాలయంలో శుక్రవారం వైఎస్సార్ సీపీ పార్టీ లోకి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జనరంజిక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ ని మరోసారి సీఎంగా గెలిపించుకుందామని కోరారు.

దొంగ అరెస్టు

విశాలాంధ్ర – నాయుడుపేట : నాయుడు పేట పరిసర ప్రాంతాలలో పలు దొంగతనాలు పాల్పడిన ఘరానా దొంగను నాయుడుపేట సిఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం, చంద్రాకాలనీకి చెందిన కావడి సోమశేఖర్ అనే యువకుడు నేరచరిత్ర కలిగిన వాడు.సోమశేఖర్ 2016 వ సంవత్సరం నుంచి 2018 వ సంవత్సరం మద్యకాలంలో 15 దొంగతనాలకు పాల్పడినాడు. ఇతనుపై మదనపల్లి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయినాయి. రెండు సంవత్సరాలు చిత్తూరు జైల్లో ఉండి 2021 వ సంవత్సరంలో జైలు నుంచి బయటకు వచ్చినాడు. 2021 వ సంవత్సరం నుంచి పీలేరు జైల్లో మూడుసార్లు, మదనపల్లి జైల్లో ఒకసారి శిక్ష అనుభవించినాడు. ఇతను పై కదిరి పోలీస్స్టేషన్లో కూడా కేసు నమోదయి ఉన్నది. సోమశేఖర్ కన్ను ఈ దఫా నాయుడుపేటపై పడింది.ఇటీవల నాయుడుపేట, సులూరుపేట,గూడూరు తదితర ప్రాంతాలలో తన చేతివాటం చూపించాడు.సోమశేఖర్ను నాయుడుపేట టౌన్ సిఐ బి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నాయుడుపేట పోలీసులు నేషనల్ హైవే 16 పైన, మల్లం జంక్షన్ వద్ద ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహంవద్ద వలపన్ని అదుపులోకి తీసుకున్నారు. ఇతను వద్ద నుంచి 66 గ్రాముల బంగారు ఆభరణాలు, 250 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. శేఖర్ పై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్లు సిఐ శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.

ఆదిమూలంకు టికెట్ ఇచ్చి టిడిపి కంచుకోటని కూల్చొద్దు: టీడీపీ

విశాలాంధ్ర– సత్యవేడు: వైసీపీ అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఐదేళ్లు పాటు టిడిపి కార్యకర్తలపై అరాచకాలు దౌర్జన్యాలకు పాల్పడి అక్రమ కేసులతో టిడిపి జెండా పట్టుకున్న ప్రతి ఒక్కరిని హింసించిన ఎమ్మెల్యే ఆదిమూలంకు టిడిపి టికెట్ ఇచ్చి సత్యవేడు కంచుకోటను కూల్చోద్దని ఆపార్టీ నాయకులు కార్యకర్తలు అధిష్టానానికి విన్నవించారు. సత్యవేడులో టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం అభ్యర్థిత్వంపై నిరసన హోరు కొనసాగుతోంది.ఇందులో భాగంగా శుక్రవారం సత్యవేడు మండలం మదనంబేడు గ్రామంలో ఆపార్టీ యువకులు పలువురు, కార్యకర్తలు ఆదిమూలం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఆపార్టీ నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలతో అనునిత్యం పోరాడి పార్టీని కాపాడుకున్నామన్నారు.ఆదిమూలం కనుసన్నలోనే టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు నమోద య్యాయని అలాంటి వ్యక్తికి ఈరోజు ఎలా పని చేయాలని ప్రశ్నించారు. తమ గ్రామంలో జాతర సందర్భంగా చోటు చేసుకున్న యువకుల మధ్య చిన్నపాటి గొడవను భూతద్దంలో చూపించి అట్రాసిటీ కేసులు నమోదు చేసి ఎమ్మెల్యే ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.టిడిపి కార్యకర్తలు తమ ఇంటికి ఒక ట్రాక్టర్ మట్టి తరలించిన కేసులు నమోదు చేయించారని,అదే అధికార పార్టీ నాయకులు మాత్రం చుట్టుపక్కల కొండలు,గుట్టలు ఖాళీ చేస్తుంటే వారిని ప్రోత్సహించిన విషయాన్ని గుర్తు చేశారు.పార్టీ కోసం అందర్నీ ఏకతాటిపై నడిపించి,సత్యవేడులో పార్టీకి జవసత్వాలు అందించిన ఇన్చార్జి డాక్టర్ హెలెన్ను కాదని ఆ గూటి నుంచి ఈ గూటికి వచ్చే చేరిన ఆదిమూలమును అభ్యర్థిగా ప్రకటించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఆదిమూలం అభ్యర్థిత్వం పట్ల రాష్ట్ర నాయకత్వం మరోసారి పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.అయితే ఆదిమూలంని అభ్యర్థిగా కొనసాగిస్తే సహకరించేది లేదని వారు తేల్చి చెప్పారు.ఈ నిరసన కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు పృద్వి,సంతోష్ కుమార్, స్థానిక యువ నాయకులు గురుమూర్తి,తులసి రాజేష్,గురునాథం,మునిశేఖర్,మునస్వామి,సురేష్,ఈశ్వరయ్య పాల్గొన్నారు.

నారా భువనేశ్వరికి ఘన స్వాగతం

విశాలాంధ్ర – గూడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి టీడీపీ నాయకులు శుక్రవారం సాయంత్రం ఘన స్వాగతం పలికారు. తిరుపతి నుండి నిజం గెలవాలి పర్యటనలో భాగంగా భువనేశ్వరి ప్రత్యేక వాహనంలో విచ్చేశారు. గూడూరు పట్టణ, మండల నాయకులు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తిప్పవరప్పాడు జంక్షన్ కు చేరుకుని ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి నేరుగా చిల్లకూరు మండల జాతీయ రహదారిపై ఉన్న ఏ5 హోటల్ కు చేరుకున్నారు. రాత్రి హోటల్లో బస చేస్తారు. శనివారం ఉదయం 8-30 గంటలకు ఏ5 హోటల్ లో టీడీపీ నియోజకవర్గ మహిళా నాయకులతో సమావేశమవుతారు. అలాగే పది గంటలకు బయల్దేరి వాకాడు మండలం తిరుమూరు గ్రామానికి వెళుతారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మృతిచెందిన బాధిత కుటుంబీకులను పరామర్శిస్తారు. భువనేశ్వరమ్మకు స్వాగతం పలికిన వారిలో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, పట్టణ, రూరల్ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, చెంచురామయ్య, అబ్దుల్ రహీమ్, ఇజ్రాయెల్ కుమార్, శ్రావణి రెడ్డి, మల్లి, వేముల సునీల్, శివప్రసాద్ గౌడ్, శ్యామల తదితరులు ఉన్నారు.

జనసేన ఆధ్వర్యంలో బిరియానీ ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలోని హాస్పిటల్ రోడ్డు అల్ ఇస్లాం పవర్ టూల్స్ షాపు వద్ద శుక్రవారం జనసేన నాయకుడు, చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ నయీమ్ 50 మంది పేరుపేదలకు బిరియానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, దివ్యాంగులు, వృద్ధులకు ఒక్కపూటనైనా భోజనం అందించాలనే ఉద్దేశ్యంతో గత పదేళ్లుగా ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా భోజన ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శక్తి ఉన్నంతవరకూ ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు.

మోహిత్ రెడ్డిని ఆశీర్వదించండి: చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

విశాలాంధ్ర– రామచంద్రాపురం : మా అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించండి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండని చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు శుక్రవారం మండలంలోని అనుప్పల్లి పంచాయతీ నూతి గుంట పల్లి, నెమళ్ళగుంటపల్లి,బీరమాకులకండ్రిగ, అనుప్పల్లి, గ్రామాల్లో పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన ఇంటింటి వెళ్ళి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేసారు జగనన్న పరిపాలన, పెద్ద నాన్న నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేశారు. మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరిని ప్రేమతో పలకరిస్తూ ఏ కష్టమొచ్చినా నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్థానికుడు, మంచివాడు ,మన అందరి వాడు, మన మోహిత్ రెడ్డి ని ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవర్ధన్ యాదవ్, మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, భాస్కర్ రాయలు,వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితుల మధ్య పెద్దిరెడ్డి పర్యటన

టిడిపి దళిత నేతల ఫైర్

విశాలాంధ్ర– పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలం సత్యవేడు నియోజక వర్గంలోని దళితుల మధ్య స్విచ్ పట్టడానికి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎన్నికలు ప్రచారం పేరుతో పర్యటిస్తున్నట్టు దళిత టిడిపి నేత శుక్రవారం జరిగిన విలేకరులు సమావేశంలో మండిపడ్డారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాస్తవానికి చెప్పాలంటే దళితుల మధ్య ఒకప్పుడు చిచ్చు పెట్టింది ఎవరు ఏ పార్టీయ్యో ప్రజలందరికీ దళితుల మధ్య చిచ్చు పెడితే అప్పటిలో సంగారెడ్డి సుదర్శన్ రెడ్డితో ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న కోనేటి ఆదిమూలం దళితులు పక్షాన నిలబడి పోరాటం చేయలేదా అంటూ ప్రశ్నించారు ప్రస్తుతం ఆదిమూలం టిడిపిలో వచ్చే టికెట్టు రావడంతో ఎలాగైనా ఓడించడానికి దళితులు మధ్య చిచ్చు పెట్టడానికి నారాయణవనం నుంచి ఎన్నికల ప్రచారం అంటూ విపరీతంగా డబ్బులు న్యాయమేనా అని అన్నారు దళితులు ఎవరు డబ్బులు ఇచ్చినా మీటింగ్లకు వస్తారు గొడవలకు దింపిన దిగుతారు కాబట్టి వారిని ఇప్పటినుంచి డబ్బులు మందుకు బాసిన చేయడం కోసమే ప్రచారాన్ని ప్రారంభించనారు మంత్రి ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేయడానికి తెర లేపినప్పటికీ చివరకు దళితులు మిగిలిన కులాలకు చెందిన ప్రజలందరూ మేల్కొని కట్టడం ఖాయమన్నారు ఇలాంటి చేయడానికి తీర తీసిన మంత్రి పెద్దిరెడ్డి కి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉందన్నారు ఎన్నికలు ప్రచారాన్ని వేరే నియోజకవర్గంలో చేశారా మీరు పాల్గొంటున్నారా అని ప్రశ్నించారు కేవలం ఆదిమూలం పైన కక్ష సాధించడానికి దళితులకు తాయిలాలు వేస్తున్నారని మండిపడ్డారు ఎప్పటికైనా దళితులు బీసీలు మైనారిటీలు అందరూ కలిసికట్టుగా స్థానికుడైన ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలంను తెలుగు కోసం ప్రతి ఒక్కరు కృషి చేద్దామన్నారు ఈ విలేకరులు సమావేశంలో మాజీ ఎంపీపీ పి. గోవింద స్వామి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎన్ భాస్కరన్ కేస్ రవి గాండ్ల గోవింద శెట్టి దొరవేలు పురుషోత్తం రమేష్ గోపి ముఖేష్ పాల్గొన్నారు.

తాగు నీటిని వృధా చేయకండి

పలమనేరు సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ పి. శ్రీనివాసరావు

విశాలాంధ్ర పలమనేరు : తాగునీటిని వృధా చేయకూడదని వర్షపు నీటి కోసం ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్కరు మొక్కలు విరివిగా నాటాలని పర్యావరణాన్ని పెంపొందించి వాతావరణ కాలుష్యం అరికట్టాలని భావితరాలకు నీటిని అందించాలని పలమనేరు సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జ పి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఎద్దుల సంత వీధిలో ఉన్న మున్సిపల్ వాటర్ పంప్ హౌస్ నందు మండల న్యాయ సేవా సంస్థ మరియు పలమనేరు సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది ఎల్. భాస్కర్ మాట్లాడుతూ...పట్టణంలోని మహిళలకు త్రాగునీటిపై మరియు పర్యావరణం పై అవగాహనను కల్పించామన్నారు. ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో నూతనంగా బోర్లను వేసి తద్వారా మోటర్లు. పైపులైన్లను ఏర్పాటు చేసి ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేస్తున్నారన్నారు. అలాగే ట్రాక్టర్ల ద్వారా ట్యాంకులలో నీటిని తరలించి ప్రజలకు అందజేస్తున్నారన్నారు ప్రతి ఒక్కరు త్రాగినీటి కోసం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా వర్షపు నీటిని ప్రతి ఒక్కరు వారి నివాసాల వద్ద ఒడిసి పట్టాలంటే ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తద్వారా నీరు భూములోకి ఇంకి బోర్లు రీఛార్జ్ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఆరి పుల్ల ఖాన్. మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సహనమే నా సంస్కృతి

- విమర్శలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నా
- కూటమిలో అందరి మద్దతు తీసుకుంటా
- బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: "సహనం నా సంస్కృతి. టీడీపీ అధిష్ఠానం నాకు టికెట్ కేటాయించింది. టికెట్ విషయంలో నాపై కొందరు విమర్శలు చేస్తున్నారు. విమర్శలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నా. నా విజయానికి కూటమిలో అందరి మద్దతు తీసుకుంటా"నని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరులోని స్వగృహంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమికి సంబంధించి శ్రీకాళహస్తి టికెట్ ఇప్పటికే ప్రకటించారని... అయినా అభ్యర్థిని మార్చాలని చర్చ, విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. వారి ఆలోచనలు, తత్వాలు చూస్తున్నానని... జనసేన పార్టీ వారు ఇప్పటికే తమకు మద్దతు ఇచ్చి తన భార్య బొజ్జల రిషితారెడ్డి చేస్తున్న ప్రచారంలో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. అధిష్టానం నుంచి జనసేన నేతలకు సూచనలు వచ్చాయని... వారిని గురించి తానేమీ మాట్లాడనన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ తో తాను ఫోన్ చేసి మాట్లాడానని.. అతనితో తనకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ఇద్దరం కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామన్నారు. బీజేపీ అధిష్టా నం ఇంకా అభ్యర్థులను ప్రకటించక పోవడంతో కొంత గందరగోళ పరిస్థితి నెలకొందని... ఈ సమస్య త్వరలోనే తీరిపోతుందని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఎస్సీవీనాయుడు టీడీపీలో చేరేటపుడు ఏం మాట్లాడారో అందరికీ తెలుసన్నారు. ఆయన తనకంటే పెద్దవారని... సీనియర్ నేతని ఆయన తనను విమర్శించినా బాధపడనన్నారు. ఎస్సీవీనాయుడు సమస్య తన చేతుల్లో లేదని... చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ఈ విషయంలో జోక్యం చేసుకుని పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. ఈ ఎపిసోడ్ లోకి తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డిని లాగడం తనకు బాధ కలిగించిందన్నారు. తనను విమర్శించినా... రాజకీయంగా చెడ్డ చేసినా పడతాను కానీ... చనిపోయిన తన తండ్రిని విమర్శించ వద్దని ఆయన హితవు పలికారు. పదవుల మీద వ్యామోహం ఉంటే ప్రయత్నం చేసుకోవచ్చని... అందుకు తమ కుటుంబాన్ని విమర్శించడం తగదన్నారు. తాము ఎన్నికల ప్రచారం ప్రారంభించినపుడు 'ఇంటింటికీ మీ బొజ్జల' పేరు పెట్టుకున్నామన్నారు. శ్రీకాళహస్తిలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అంటే తెలుగుదేశం అని... తెలుగుదేశం అంటే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అన్నారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తెలుగుదేశంలో పుట్టి... తెలుగుదేశంలోనే చని పోయారన్నారు. ఇది అందరికీ తెలిసిన సత్యమన్నారు. అలాంటపుడు ఎన్నికల ప్రచారానికి బొజ్జల పేరు పెట్టుకుంటే తప్పేమిటని సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. మా తండ్రి మంచితనం... ప్రజలకు చేసిన మేలు... కుటుంబ గౌరవం చూసి నేడు చంద్రబాబునాయుడు తనకు టికెట్ కేటాయించారన్నారు. తన రాజకీయం చూసి టికెట్ ఇవ్వలేదన్నారు. తనకు టికెట్ రావడానికి తన తండ్రి గొప్పతనమే కారణమన్నారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఐదు పర్యాయాలు శాసనసభ్యులుగా విజయం సాధించారంటే ఆయన గొప్పతనం ఏమిటో తెలుసు కోవచ్చన్నారు. తన తండ్రి చని పోయిన తరువాత చంద్రబాబునాయుడును తండ్రి స్థానంలో పెట్టుకుని చూసుకుంటున్నా ర్నారు. టికెట్ తనకు ముఖ్యం కాదన్నారు. టికెట్ అనేది రెండవ ప్రాధాన్యత అని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. తనను ఎవరు ఏమన్నా... తిట్టినా స్పందించనని.. వారి మద్దతు కోరుతానన్నారు. ప్రజల బాగు కోసమే తాను ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. ప్రజలు ఇది గమనించి సహకరించాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఎస్వీయూఉపకులపతిని కలిసిన

పౌర గ్రంథాలయ శిక్షణా సిబ్బంది

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జాతీయ గ్రంథాలయ మిషన్ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు జరుగుతున్న 33వ శిక్షణా తరగతుల్లో పాల్గొంటున్న పౌర గ్రంథాలయ ఉద్యోగులు ఈ రోజు వి. సి. ఆచార్య శ్రీకాంత్ రెడ్డి ని గౌరవ పూర్వకంగా కలిశారు.పుస్తకాల సేకరణ పద్ధతులు, ఆధునిక సమాచార వనరులు వంటి అంశాలపై చక్కని శిక్షణా తరగతులు ఏర్పాటు చేసినందుకు వారు వైస్ ఛాన్సలర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చొరవతో, మంత్రిత్వ శాఖ ప్రోత్సాహంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేటి అత్యాధునిక యుగంలో ప్రతి పుస్తకాన్ని డిజిటలైజ్ చేసి అందరికీ అందుబాటులో వుండేలా చేయడం గ్రంథాలయ ఉద్యోగుల తక్షణ కర్తవ్యమన్నారు.ఈ సమావేశంలో తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ పౌర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.తమిళనాడు కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు రవి, ద్రావిడ విశ్వవిద్యాలయ గ్రంథాలయ అధికారి ఆచార్య దొరస్వామి , యస్వీయూ గ్రంథాలయ అధికారి ఆచార్య సురేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు మరణానికి కారకులైన ఎస్సైని సస్పెండ్ చేయాలి

- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరుజిల్లా వెదురుకుప్పం మండలంలోని మాంబేడు పంచాయితీ మజ్రామాకుల కండ్రిగాకు చెందిన చంద్ర శేఖర్ ,దేసయ్యా ఇద్దరు అన్నదమ్ముల మధ్య కొంతకాలంగా భూవి వాదం ఉన్న కారణంగా దేసయ్య భార్య సంపూర్ణమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెదురు కుప్పం పోలీసులు రైతు చంద్రశేఖర్ పొలములో ఉండగా పోలీస్ స్టేషన్ కు రావాలి అని పిలువగా ఇది భూమి వివాదం సివిల్ కేసు , కోర్టులో ఉంది అని నన్ను ఎందుకు పిలిచి ఇబ్బంది పెడుతున్నారని పోలీసులను ప్రశ్నించగా పోలీ సులు చంద్రశేఖర్ పొలము లో ఉంటే పొలం నుండి అతన్ని కొట్టి అసభ్యంగా మాట్లాడి ఏకపక్షంతో పోలీసులు వ్యవ హరించడమే కాకుండా స్టేషన్లో ఎస్సై కూడా అధికార పార్టీకి సంబంధించిన రాజకీయ నాయకుల ఒత్తిడికి లోనై ఇరువురి అన్నదమ్ములకు భూ వివాదం ఉన్నప్పటికీ ఏకపక్షంగా వ్యవహరించి చంద్రశేఖర్ను గంటలు తరబడి పోలీస్ స్టేషన్లో నిర్బంధించి ఇబ్బంది పెట్టడం వల్లనే రైతు చంద్రశేఖర్ ఆత్మగౌరవం దెబ్బతినేలా ప్రవర్తించిన పోలీసుల తీరుపై విరక్తి చెంది రైతు చంద్రశేఖర్ అవమానానికి లోనై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రశేఖర్ మరణానికి కారకులైన ఎస్సైను పోలీసు లను సస్పెండ్ చేసి శాఖప రమైన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చిత్తూరు జిల్లాలో పునరావతం కాకుండా ఎస్పీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మరణించిన రైతు చంద్రశేఖర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పోలింగ్ స్టేషన్లలో

అన్ని సౌకర్యాలు ఉండాలి

: రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్

విశాలాంధ్ర - తిరుపతి : జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ స్టేషన్లలో అన్ని సౌకర్యాలు ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని తిరుపతి నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ సూచనలు జారీ చేశారు. తిరుపతిలోని ఖాదీ కాలనీ, హౌసింగ్ కాలనీ, అన్నారావు సర్కిల్, ఎన్జీవో కాలనీలోని పోలింగ్ జరగబోవు కేంద్రాలను శుక్రవారం తిరుపతి నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్ పరిశీలిస్తూ పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాల్సిన విషయాలపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా పోలింగ్ జరిగే కేంద్రంలో స్విచ్ బోర్డులు, లైటింగ్, ఫ్యాన్లు, తగినన్ని బెంచీలు, కుర్చీలు ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల కోసం త్రాగునీరు ఏర్పాట్లు, బాత్రూమ్లు ఉండేలా చూసుకోవాలన్నారు. దివ్యాంగుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేయించాలన్నారు. ఏ పోలింగ్ కేంద్రంలోనైనా ఎలాంటి సమస్యలున్నా వెంటనే తెలియజేసి సరి చేసుకోవాలని రిటర్నింగ్ ఆఫీసర్, కమిషనర్ అదితి సింగ్ అధికారులకు సూచించారు. కొన్ని ప్రాంతాల్లోని ఇండ్ల వద్దనున్న ప్రజలతో మాట్లాడుతూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, ఉప కమిషనర్ అమరయ్య, సెక్టొరల్ ఆఫీసర్మదుసుధన్రెడ్డి,బిల్వోలు,ఇతరపోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్ మదన్ను విధులు నుంచి తొలగింపు

- మరొక వాలంటీర్ డిల్లీ కుమార్ స్వచ్ఛందంగా రాజీనామా

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మండల కేంద్రములోని వాలంటీర్ మదన్ వైసీపీ జెండాతో ద్విచక్ర వాహనంపై తిరిగినందుకు అధికారులు విధులు నుంచి తొలగించగా, మరొక వాలంటీర్ డిల్లీ కుమార్ స్వచ్ఛందంగా రాజీనామా చేసారు. గంగాధరనెల్లూరు దళిత వాడకు చెందిన వాలంటీర్ మదన్ వైసీపీ జెండాతో గల ద్విచక్ర వాహనం ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ. వాహనం నడుపుతూ గురువారం ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.ఈ దృశ్యంపై ఎన్నికల అధికారి వెంకట శివ పార్టీ జెండాతో బండి యువకుడి వివరాలపై ఆరా తీశారు. జీడి నెల్లూరులో గ్రామ వాలంటీర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. మదన్ అనే యువకుడు ఎన్నికల నియమావళిని ఉల్లంఘిం చడం తో వెంటనే గ్రామ వాలంటీర్ విధులు నుండి ఆయనను తొలగించారు. అలాగే గంగాధర నెల్లూరు మరో వాలంటీర్ ఢిల్లీ కుమార్ గురువారం సాయంత్రం స్వచ్ఛందంగా వాలంటీర్ రాజీనామా చేశారు .

పోలింగ్ కేంద్రాలను ఆర్డిఓ తనిఖీ

విశాలాంధ్ర - తడ : మండల పరిధిలోని కాదలూరు, వెండ్లురుపాడు, చిన్న మాంబట్టు, పెద్ద మాంబట్టు ,అక్కంపేటలలోని పోలింగ్ కేంద్రాలు ను శుక్రవారం సూళ్లూరుపేట ఆర్ డీ ఓ చంద్రముని, తడ తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ లు పరిశీలించారు పోలింగ్ కేంద్రాల్లో మరుగుదొడ్లు నీటి వసతి దివ్యాంగులు వృద్ధులు వచ్చేందుకు ర్యాంపులు ఏర్పాటు విద్యుత్ లైట్ల తదితర ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యల గురించి స్థానిక అధికారులతో చర్చించారు వీరి వెంట సూళ్లూరుపేట తాసిల్దార్ గోపాల్ కృష్ణ తదితరులు ఉన్నారు.

మఠం అధికారులపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసుపెట్టాలి

మఠం భూముల పరిరక్షణకు శాశ్వత చర్యలు చేపట్టాలి : సిపిఐ నగర కార్యదర్శి జల్లావిశ్వనాథ్ డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి : ఎం.కే నాయుడు కాలనీలో మఠం భూము లలో అక్రమ నిర్మాణాల లను పరిశీలించడానికి వెళ్లిన మఠం అధికా రులపై భూ కబ్జాదారులు దాడి చేసి తీవ్రంగా గాయపరచడాన్ని సిపిఐ పార్టీ ఖండిస్తున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ ఒక ప్రకట నలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి నడిబొడ్డున ఎం ఆర్ పల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా కోట్లాది రూపాయలు విలువ చేసే మఠం భూములను సీఎం బంధువులని చెబుతూ ఎవరైనా అడ్డుకుంటే చంపేస్తామని భయభ్రాంతులకు గురిచేసి డైరీ ఫార్మ్ పేరు తో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టి ఈరోజు విల్లాల పేరుతో వెంచర్లు వేసి కోట్లాది రూపాయలకు భవనాలు నిర్మించి అమ్ముకుంటు న్నారని వాపోయారు. గతంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆధ్వర్యంలో పదిరోజులపాటు పోరాటం చేస్తే పోలీస్ యం త్రాంగం అడ్డు పెట్టుకొని అక్రమ అరెస్టు చేసారే తప్ప వాటిని పరిరక్షిం చడంలో ఆనాడు ఉన్న మహంతు భూకబ్జాదారులకు అమ్ముడుపో యారని తెలిపారు. ఆ భూములో కొంత భాగం స్థానిక ప్రజాప్రతినిధులకు పోలీస్ అధికారులకు కూడా పంచారని అన్నారు . నిన్న జరిగిన అధికారులపై దాడి హేయమైన చర్యని ఇలాంటి వారిని నగరం నుంచి బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు .తిరుపతి నగ రంలో కడప పులివెందుల ప్రాంతాల పేరు చెప్పుకొని విచ్చలవిడిగా రౌడీయిజం చేస్తున్నారని తిరుపతి ఆధ్యాత్మిక నగరంలోని ఇలా జరిగితే తిరుపతి నగరంలో ప్రశాంతతకు భంగం వాటిల్లుతుందని దుయ్యబట్టారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అధికారులు జోక్యం చేసుకొని మఠం భూముల పరిరక్షణకు శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మఠం భూములను పరిరక్షించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటం చేసి వాటిని కాపాడతామన్నారు.